విలేకరులు కావలెను

పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463



# తీన్మార్

నేటి వాస్తవాలు ...

తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com


తీన్మార్ ప్రేరణ ప్రశ్న..

సమాజంలో అడుక్కునే వాళ్ళ పట్ల..
ఆనాధల పట్ల ప్రభుత్వాలు
పట్టించుకోవెందుకని..?
వారికి ఓటు ఉండదనా..?
వారు ఎవరినీ ప్రశ్నించరనా..



రెడ్డి. శేఖర్
ఎడిటర్,
తీన్మార్ దినపత్రిక


ములుగు | సంపుటి : 02 | సంచిక : 94 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 04 జూన్ 2023 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.





ఘటనలో మృతుల సంఖ్యపై వాదన

- 500లకు పైగా ఉండొచ్చని అంచనా
- తోసిపుచ్చిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి
- సహాయక చర్యలు కొనసాగుతున్న కొద్దీ పెరుగున్న మృతదేహాల సంఖ్య
- వ్యవస్థలో లోపాలే ప్రమాదానికి కారణం
- ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్

## రైల్వే ప్రమాద స్థలి వద్ద
# మమతా బెనర్జి x రైల్వే మంత్రి వాగ్వివాదం



పశ్చిమ బెంగాల్‌లోని షాలిమార్ నుంచి చెన్నైకి బయలుదేరిన కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ మార్గమధ్యలో ఒడిశాలోని బాలాసోర్ జిల్లా బహనాగ రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం గూడ్స్ రైలును ఢీ కొని పట్టాలు తప్పి ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే.. కాగా ఈ సంఘటను, సహాయక చర్యలను పర్యవేక్షించడానికి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ శనివారం వచ్చింది. ఈ సందర్భంలో ఈ ఘటనలో మృతుల సంఖ్య విషయంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ కి రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మధ్య వాగ్వివాదం ఏర్పడింది. సంఘటన స్థలంలో వాగ్వివాదానికి దిగడం కలకలం రేపింది. - తీన్మార్ న్యూస్, హైదరాబాద్

వివరాలు 2లో..



2లో

## కొత్త విద్యాసంవత్సరం నుంచి బడుల్లో మారనున్న మెనూ

- మధ్యాహ్న పథకంలో భాగంగా ప్రతిరోజు పప్పు
- పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన ఉత్తర్వులు జారీ



2లో

## అర్థాంతరంగా ముగిసిన రైతు దినోత్సవము

- వడ్లు కొనుగోళ్లలో జాప్యం జరుగుతుందంటూ రైతు ఆందోళన
- రైతులకు అన్యాయం జరుగుతుందంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు



2లో

## జూన్ 4న ఐకియా ప్లై ఓవర్ మూసివేత

- ట్యాంక్‌బండ్ వద్ద జరగనున్న భారీ ర్యాలీ,
- జూబ్లీహిల్స్ వైపు వచ్చే ట్రాఫిక్ మళ్లింపు



2లో

## పదేళ్లలో కేసీఆర్ సాధించింది అప్పులు ఆత్మహత్యలు, కమీషన్లే

వైఎస్ఆర్టీపీ చీఫ్ వైయస్ షర్మిల



2లో..

## రైలు ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించిన ప్రధానమంత్రి మోడీ

- సహాయక చర్యలపై సమీక్షా
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- ప్రమాదానికి కారణం సిగ్నలింగ్ వైఫల్యమే




2 లో..

## కేయు డిగ్రీ, పీజీ పరీక్షల షెడ్యూల్ విడుదల

- జూన్ 13 నుండి ప్రారంభంకానున్న పరీక్షలు
- జూలై 5 నుంచి పీజీ నాన్ ప్రొఫెషనల్ పరిక్షలు



2 లో..

## వెటర్నరీ పాలిటెక్నిక్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

టీఎస్ పాలిసెట్-2023లో ఉత్తీర్ణులైన వారు అర్హులు




## రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా రైతులతో
# పోస్టుకార్డు ఉద్యమం



2లో

- బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన రైతు రుణమాఫీ ఏమైంది
- పోస్ట్ కార్డ్ ఉద్యమం ప్రారంభించిన రాయల నాగేశ్వరరావు



# రైల్వే ప్రమాద స్థలి వద్ద "మమతా బెనర్జీ - రైల్వే మంత్రి" వాగ్వివాదం



- ఘటనలో మృతుల సంఖ్యపై వాదన
- 500లకు పైగా ఉండొచ్చని అంచనా
- తోసిపుచ్చిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి
- సహాయక చర్యలు కొనసాగుతున్న కొద్దీ పెరుగున్న మృతదేహాల సంఖ్య
- వ్యవస్థలో లోపాలే ప్రమాదానికి కారణం
- ప్రమాదంపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్

**భువనేశ్వర్, జూన్ 03 (తీన్మార్ న్యూస్):** కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌కు సంభవించిన ఘోర ప్రమాద ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగింది. శనివారం ఉదయం 233 మంది మరణించినట్లు అధికారులు ప్రకటించగా.. సహాయక చర్యలు కొనసాగుతున్న కొద్దీ.. మరిన్ని మృతదేహాలు బయటపడ్డాయి. మధ్యాహ్నానికి మృతుల సంఖ్య 288కి చేరింది. 747 మంది గాయపడ్డారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటం వల్ల మృతుల సంఖ్య మరింత పెరగొచ్చనే ఆందోళన సర్వత్రా వ్యక్తమౌతోంది. పశ్చిమ బెంగాల్‌లోని షాలిమార్ నుంచి చెన్నైకి బయలుదేరిన కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ మార్గమధ్యలో ఒడిశాలోని బాలాసోర్ జిల్లా బహనాగ రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం సాయంత్రం 7 గంటల సమయంలో ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. గూడ్స్ రైలును ఢీ కొని పట్టాలు తప్పింది. ఈ ఘటనలో బోగీలన్నీ చెల్లాచెదురయ్యాయి. అదే సమయంలో అటుగా వెళ్తోన్న హౌరా యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ కూడా పట్టాలపై పడిన గూడ్స్ ర్యాక్స్‌ను ఢీకొట్టింది. కాగా ప్రమాద స్థలంలో అనూహ్య ఘటన చోటు చేసుకుంది. సహాయక చర్యలను పర్యవేక్షించడానికి వచ్చిన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ- రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వాగ్వివాదానికి దిగడం కలకలం రేపింది. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాద ఘటనలో మృతుల సంఖ్యపై వారిద్దరూ వాదులాడుకున్నారు. మమతా బెనర్జీ చెప్పిన మరణాల సంఖ్యను అశ్విని వైష్ణవ్ తోసిపుచ్చారు. మీడియాతో మాట్లాడుతున్న సమయంలో మమతా బెనర్జీ- రైలు ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 500లకు పైగా ఉండొచ్చని అన్నారు. ఈ మేరకు తనకు సమాచారం అందిందని పేర్కొన్నారు. ఆ సమాచారాన్ని ఎవరు ఇచ్చారనేది చెప్పలేదు. కొద్దిసమయం వ్యవధిలో కోరమాండల్, యశ్వంత్‌పూర్ హౌరా ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురయ్యారని, ఇది మానవ తప్పిదమేనని ఆమె అన్నారు. ఈ ఘటనలో 500 మందికి పైగా మరణించి ఉండొచ్చని చెప్పారు. ఆమె పక్కనే నిల్చుని ఉన్న అశ్విని వైష్ణవ్ దీన్ని తప్పుపట్టారు. మమత బెనర్జీ చెప్పిన మృతుల సంఖ్య పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతమంది మరణించలేదని తేల్చి చెప్పారు. అధికారికంగా మరణించిన ప్రయాణికులు 238గా నిర్ధారించామని పేర్కొన్నారు. దీనికి మమతా బెనర్జీ బదులిస్తూ మూడు కోచ్‌లలో రెస్క్యూ పని ఇంకా పూర్తి కాలేదని, అందువల్ల మరణాల సంఖ్య మరింత పెరుగుతుందని అంచనా వేస్తోన్నానని అన్నారు. ప్రమాదంపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని ఆమె డిమాండ్ చేశారు.





## అర్ధాంతరంగా ముగిసిన రైతు దినోత్సవము

### వడ్లు కొనుగోళ్లలో జాప్యం జరుగుతుందంటూ రైతు ఆందోళన

### రైతులకు అన్యాయం జరుగుతుందంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు

**పెద్దపల్లి జిల్లా, జూన్ 03 (తీన్మార్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టినటువంటి దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు వ్యవసాయ రంగంపై ప్రభుత్వం చేపట్టినటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రభుత్వం రైతులకు చేస్తున్న సహాయం గురించి ప్రజలకు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, గ్రామస్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొన్న రైతు దినోత్సవ వేడుకలలో ఎడ్ల బండితో ప్రచార ర్యాలీలో బండిని టిఆర్ఎస్ జెండాలు కండవలతో నింపారు. ఒక్కసారిగా బిఆర్ఎస్ కండువాలతో కార్యకర్తలు నాయకులు దర్శనం ఇవ్వడంతో కొత్తపల్లి గ్రామ సర్పంచ్ శిలారపు సత్యం ప్రభుత్వ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కండువాలను వేసుకోవడాన్ని అక్కడున్న ప్రభుత్వ అధికారుల సమక్షంలో నిరసిస్తూ జరుగుతున్న ర్యాలీ నుండి వెళ్లిపోయారు. అనంతరం రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో కలవేనా రాజయ్య అనే రైతు వడ్లు కొనుగోలు విషయంలో జాప్యం జరుగుతుందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు అన్యాయం జరుగుతుందంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రైతులకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదంటు కలవేన రాము ఒక సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో అధికారులు మాట్లాడకుండానే సమావేశాన్ని అర్ధాంతరంగా ముగించాల్సి వచ్చింది.

## జూన్ 4న ఐకియా పై ఓవర్ మూసివేత

### ట్యాంక్‌బండ్ వద్ద జరగనున్న భారీ ర్యాలీ, జూబ్లీహిల్స్ వైపు వచ్చే ట్రాఫిక్ మళ్లింపు

**హైదరాబాద్, జూన్ 03 (తీన్మార్ న్యూస్):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా హైదరాబాద్ లోని దుర్గం చెరువు వంతెన వద్ద డ్రోన్ షో నిర్వహిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు జూన్ 4న నగరంలో ట్రాఫిక్ అడ్వయిజరీ జారీ చేశారు. జూన్ 4 సాయంత్రం 4 గంటల నుంచి జూన్ 5 ఉదయం 6 గంటల వరకు కింది ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లించబడుతుంది. %గూ×+% హాస్పిటల్ నుంచి కేబుల్ వంతెన మీదుగా జూబ్లీహిల్స్ వైపు వచ్చే ట్రాఫిక్ ఐకియా రోటరీ - ఎడమ మలుపు - సైబర్ టవర్స్ - కుడి మలుపు - సీఓడి జంక్షన్ - నీరు జంక్షన్ - జూబ్లీహిల్స్ వద్ద మళ్లించబడుతుంది. బయో డైవర్సిటీ, టీ-హబ్ నుంచి కేబుల్ బ్రిడ్జ్ మీదుగా జూబ్లీహిల్స్ వైపు వచ్చే ట్రాఫిక్ ఐకియా రోటరీ - సైబర్ టవర్స్ - రైట్ టర్న్ - సీఓడి జంక్షన్ - నీరూస్ జంక్షన్ - జూబ్లీ హిల్స్ వద్ద మళ్లించబడుతుంది. రోడ్ నంబర్ 45 నుంచి కేబుల్ బ్రిడ్జి మీదుగా గచ్చిబౌలి వైపు వచ్చే ట్రాఫిక్‌ను రోడ్ నెం.లోని డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వద్ద మళ్లిస్తారు. ఐకియా పై ఓవర్ మూసివేయబడుతుంది. 21 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలు జూన్ 22న తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవంతో ముగుస్తాయి. గ్రామాలు, పట్టణాలు, నగరాలు, పాఠశాలల్లో అంతటా ప్రజలు అమరవీరులకు నివాళులర్పించి, మౌనం పాటిస్తారు. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద భారీ ర్యాలీ నిర్వహించి, అక్కడ కొత్తగా నిర్మించిన అమరవీరుల స్మారక స్థూపాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు.

## పదేళ్లలో కేసీఆర్ సాధించింది అప్పులు ఆత్మహత్యలు, కమీషన్లే

### వైఎస్ఆర్టీపీ చీఫ్ వైయస్ షర్మిల

**హైదరాబాద్, జూన్ 03 (తీన్మార్ న్యూస్):** తెలంగాణలో గడిచిన పదేండ్లలో సీఎం కేసీఆర్ సాధించింది అప్పులు, ఆత్మహత్యలు, కమీషన్లేనని శనివారం మీడియా సమావేశంలో వైఎస్ఆర్టీపీ చీఫ్ వైఎస్ షర్మిల ఆరోపించారు. కేసీఆర్ ప్రసంగమంతా అబద్ధాలమయం, అరచేతిలో వైకుంఠమని విమర్శించారు. రాష్ట్రాన్ని చూసి దేశం నివ్వెరపోతుందో లేదో తెలియదు కానీ కేసీఆర్ కమీషన్లు, కబ్జాలు, దందాలు చూసి దేశమే నవ్వుకుంటుందని చెప్పారు. రెండు సార్లు ప్రజలకు ఇచ్చిన హామీలను కేసీఆర్ నిలబెట్టుకోలేదన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3.17 లక్షలకు పెరిగితే ఒక్కొక్కరి మీద రూ.1.50లక్షల అప్పు ఎందుకు ఉన్నట్లని షర్మిల ప్రశ్నించారు. 2014లో రూ.16వేల కోట్ల మిగులు బడ్జెట్ రాష్ట్రం 2023 నాటికి 5 లక్షల కోట్ల అప్పులకు ఎందుకు చేరుకున్నట్లని నిలదీశారు. జలయజ్ఞం ప్రాజెక్టులను సొంత ప్రాజెక్టులుగా చెప్పుకోడానికి కేసీఆర్ కు సిగ్గుండాన్నారు. డిజైన్ మార్చి లక్ష కోట్లకు పెంచి లక్ష ఎకరాలకు నీళ్ళు ఇవ్వలేని కాళేశ్వరం కట్టి మోసం చేసిన చరిత్ర కేసీఆర్ దని విమర్శించారు.

## కొత్త విద్యాసంవత్సరం నుంచి బడుల్లో మారనున్న మెనూ

**హైదరాబాద్, జూన్ 03 (తీన్మార్ న్యూస్):** 2023-2024 కొత్త విద్యాసంవత్సరం నుంచి బడుల్లో మెనూ మారనున్నది. మధ్యాహ్న పథకంలో భాగంగా విద్యార్థులకు ఇకపై ప్రతిరోజు పప్పు అందించనున్నారు. కొత్తగా కిచిడీని మెనూలో జత చేశారు. ఈ మేరకు శనివారం పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో మధ్యాహ్న పథకంలో రోజు విడిచి రోజు పప్పును అందించేవారు. పోషకాహారంలో భాగంగా ఇకపై ప్రతిరోజు పప్పును భోజనంలో వడ్డిస్తారు. సోమవారం కిచిడీ, మిక్స్‌డ్ వెజిటబుల్ కర్రీ, కోడిగుడ్డు, మంగళవారం రైస్, సాంబార్, మిక్స్‌డ్ వెజిటబుల్ కర్రీ, బుధవారం రైస్, ఆకుకూర పప్పు, మిక్స్‌డ్ వెజిటబుల్ కర్రీ, కోడిగుడ్డు, గురువారం వెజిటబుల్ బిర్యానీ, మిక్స్‌డ్ వెజిటబుల్ కర్రీ, శుక్రవారం రైస్, సాంబార్, మిక్స్‌డ్ వెజిటబుల్ కర్రీ, కోడిగుడ్డు, శనివారం రైస్, ఆకుకూర పప్పు, మిక్స్‌డ్ వెజిటబుల్ కర్రీతో కొత్త మెనూను సిద్ధం చేశారు. ప్రతిరోజు విద్యార్థులకు ఏదో ఒకరూపంలో పప్పు ఉండేలా మెనూ సిద్ధం చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రంలోని మొత్తం 28,606 బడుల్లోని 25,26,907 మంది విద్యార్థులు లబ్ధి పొందుతారు.

## రైలు ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించిన ప్రధానమంత్రి మోడీ

**బాలాసోర్, జూన్ 03 (తీన్మార్ న్యూస్):** ఒడిశాలో కనీవినీ ఎరుగని మహా విషాదం చోటుకున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రమాద స్థలిని శనివారం సందర్శించారు. పరిస్థితిని సమీక్షిస్తున్న కేంద్ర మంత్రులు, రైల్వే అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముమ్మరంగా జరుగుతున్న సహాయక ఏర్పాట్లను పర్యవేక్షించారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రాథమిక నివేదిక వివరాలను ప్రధానికి వివరించారు. అనంతరం కటక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను సందర్శించేందుకు ప్రధాని వెళ్లారు. శుక్రవారం బాలాసోర్‌లో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో 278 మంది దుర్మరణం పాలయ్యారు, 900 మందికి పైగా గాయపడ్డారు.

ప్రమాదానికి కారణం సిగ్నలింగ్ వైఫల్యమే కాగా, సిగ్నలింగ్ సిగ్నలింగ్ వైఫల్యమే ఒడిశా రైలు ప్రమాదానికి కారణమని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఒడిశా రైలు ప్రమాదం సిగ్నలింగ్ వైఫల్యం ఫలితంగా జరిగిందని శనివారం అధికారుల సంయుక్త తనిఖీ నివేదిక పేర్కొంది. రైలు నంబర్ 12841కోరమండల్ ఎక్స్‌ప్రెస్ కు అప్ మెయిన్ లైన్ కోసం సిగ్నల్ ఇచ్చారు. కానీ రైలు లూప్ లైన్‌లోకి ప్రవేశించి, అప్ లూప్ లైన్‌లో



ఉన్న గూడ్స్ రైలుతో ఢీకొని పట్టాలు తప్పిందని ప్రాథమిక నివేదిక పేర్కొంది. దీనివల్ల కోరమండల్ రైలులో 19 బోగీలు పట్టాలు తప్పాయి. బెంగళూరు - హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, షాలిమార్-చెన్నై సెంట్రల్ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్, గూడ్స్ రైలుతో జరిగిన ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని, 300కు చేరవచ్చని తెలుస్తోంది.

## కేయు డిగ్రీ, పీజీ పరీక్షల షెడ్యూల్ విడుదల

### జూన్ 13 నుండి ప్రారంభంకానున్న పరీక్షలు, జూలై 5 నుంచి పీజీ నాన్ ప్రొఫెషనల్ పరిక్షలు

**హన్మకొండ కేయు, జూన్ 03 (తీన్మార్ న్యూస్):** కాకతీయ విశ్వవిద్యాలయ డిగ్రీ రెండవ, నాల్గవ మరియు అరవ సెమిస్టర్ మరియు హొటల్ మనజ్మేంట్ రెండవ మరియు ఐదవ సెమిస్టర్ పరిక్షలు, ప్రీ డిగ్రీ కోర్స్ మొదటి మరియు రెండవ సంవత్సరం పరిక్షలు జూన్ 13వ తేది నుంచి జూలై 14వ తేదీవరకు జరుగుతాయి అని, పరిక్షల టైమింగ్ విశ్వవిద్యాలయ వెబ్ సైట్ www.kakatiya.ac.in and www.kuonline.co.in లో చూడవచ్చు అని పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి మల్లారెడ్డి, అదనపు పరిక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ నరేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయ పీజీ రెండవ సంవత్సరం నాన్ ప్రొఫెషనల్ (రెండవ సెమిస్టర్) పరిక్షలు జూలై 5వ తేది నుంచి జూలై 18 వరకు ప్రతి రోజు మధ్యహ్నాం 2.00 గంటల నుంచి 5.00 గంటల మధ్య జరుగుతాయి అని పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి మల్లారెడ్డి, అదనపు పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్ జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు.

## వెటర్నరీ పాలిటెక్నిక్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

### టీఎస్ పాలిసెట్-2023లో ఉత్తీర్ణులైన వారు అర్హులు

**హైదరాబాద్, జూన్ 03 (తీన్మార్ న్యూస్):** పివి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయంలో 2023-24 విద్యాసంవత్సరానికి గానూ రెండేళ్ల పాలిటెక్నిక్ కోర్సు ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేశారు. పివి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయంలో 2023-24విద్యాసంవత్సరానికి గానూ రెండేళ్ల పాలిటెక్నిక్ కోర్సు ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం. జ్ఞానప్రకాశ్, పశుసంవర్ధక పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. అనిల్ తెలిపారు. పదోతరగతి, టీఎస్ పాలిసెట్-2023లో ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులు అని పేర్కొన్నారు. యూనివర్సిటీ పరిధిలో నాలుగు పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్నట్లు తెలిపారు. మహబూబ్నగర్, సిద్దిపేట, కరీంనగర్ జిల్లాలలో మొత్తం 121 సీట్లు ఉన్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్లోని కృష్ణా జిల్లా భావదేవరాపల్లిలోని మత్స్యశాస్త్ర పాలిటెక్నిక్లో 11 సీట్లు ఉన్నట్లు సమాచారం.

## చుక్కల భూములన్నీ ప్రభుత్వ భూములు కావు..!

### షరతులు గల పట్టా భూముల తొలగింపు

**హిందూపురం, జూన్ 03 (తీన్మార్ న్యూస్):** బ్రిటీష్ కాలంలో సుమారు వంద ఏళ్ల క్రితం భూసర్వే జరిగినప్పుడు ప్రభుత్వ భూమి లేదా ప్రైవేటు భూమి అని నిర్ధారణ చేయకపోవడంతో రెవెన్యూ రికార్డులలో రీ సెటిల్మెంట్ రిజిస్టర్- ఆర్ఎస్ఆర్‌లలో పట్టాదారు గడిలో చుక్కలు పెట్టి వదిలేశారు. ఆ భూములే చుక్కల భూములు అయ్యాయి. భూమిపై సంపూర్ణ హక్కులు లేక దశాబ్దాలుగా రైతులు ఆ భూములు అనుభవిస్తున్నా వాటిని అమ్ముకునే స్వేచ్ఛ లేక, సర్వ హక్కులు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని న్యాయవాది ఎస్.ఆర్ ఆంజనేయులు పేర్కొన్నారు.



ఆర్ఎస్ఆర్‌లో చుక్కలు ఉన్నాయని ఆ భూములు అన్నియు ప్రభుత్వ భూములు అనడం సరికాదని ఆయన అన్నారు. ఇదే విషయం 2012 సంవత్సరం చుక్కల భూములు అన్నియు ప్రభుత్వ భూములు కావని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఒక తీర్పులో వెల్లడించింది గుర్తు చేశారు. అసైన్డ్ భూములు పంపిణీ విషయంలో స్పష్టమైన రుజువు ఉంటే ఆంధ్ర ప్రాతంలో అయితే ప్రభుత్వ ఉత్తర్వులు నెం.1142 తేదీ 18.6.1954 ముందు అలాగే తెలంగాణ ప్రాతంలో అయితే ప్రభుత్వ ఉత్తర్వులు నెం.1406 తేదీ 25.7.1958 డి.పట్టా మంజూరు కబడి ఉంటే రిజిస్ట్రేషన్ అధికారులు ఎన్ఓసి లేకపోయినా రిజిస్ట్రేషన్ చేయాలని హైకోర్టు ఉత్తర్వులు జారీచేసిందని న్యాయవాది ఎస్.ఆర్.ఆంజనేయులు గుర్తు చేశారు. అయితే ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులు ఏ సబ్-రిజిస్టర్ పాటించడం లేదని అలాగే ప్రభుత్వ ఉత్తర్వులు నెం.575/2018 ఆంధ్రప్రదేశ్లో రెవిన్యూ అధికారులు పాటించకుండా నిర్లక్ష్యం వ్యయహరిస్తూ 18.06.1954 ముందు పంపిన అయిన భూములు గుర్తించడం విఫలయం అయ్యారని అందుచేత 18.06.1954 ముందు మంజూరైన భూములను రిజిస్ట్రేషన్ యాక్ట్ 22ఏ నిషేధం భూములు ఇప్పటికి కొనసాగుతున్నాయని రైతులు భూములు కొనుగోలు కోసం అమ్మకాలు కోసం రెవిన్యూ కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ రెవిన్యూ అధికారులకు ముడుపులు చెల్లించుకోవలసి వస్తుందని న్యాయవాది ఎస్.ఆర్.ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు మరింత ఇబ్బంది కలిగేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2016సంవత్సరంలో ఈ భూములకు పూర్తిగా అన్యాయం చేసే నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ అనాలోచిత చర్యల వల్ల ఈ భూములన్నింటిని ఒక్క కలం పోటుతో నిషేధిత భూముల జాబితాలో చేర్చడంతో రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. జగన్ ప్రభుత్వం 22ఏ నిషేధిత భూముల జాబితా నుండి 2,06,171 ఎకరాల భూమిని తొలగించారు. 35,000 ఎకరాల భూమిని షరతులు గల పట్టా భూములను తొలగించారు.

## రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా రైతులతో పోస్ట్ కార్డ్ ఉద్యమం

### బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన రైతు రుణమాఫీ ఏమైంది

### పోస్ట్ కార్డ్ ఉద్యమం ప్రారంభించిన రాయల నాగేశ్వరరావు

**కూసుమంచి, జూన్ 03 (తీన్మార్ న్యూస్):** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న రైతు దినోత్సవం పై కాంగ్రెస్ పార్టీ వినూత్న రీతిలో రాష్ట్ర ప్రభుత్వంపై పోస్ట్ కార్డ్ ఉద్యమం ప్రారంభించింది. 9 ఏళ్లుగా రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఇప్పుడు దశాబ్ది ఉత్సవాల పేరుతో ఇప్పుడు రైతు సంబురాలు చేస్తున్నారనీ మండిపడ్డారు. 2018 బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన రైతు రుణమాఫీ ఏమైందని నిలతీసారు. రైతులకి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అందుకే రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా రైతులతో పోస్ట్ కార్డ్ ఉద్యమం ప్రారంభించామని టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు.

**మొక్కుబడిగా మొక్క జొన్న కొనుగోలు**


తిరుమలాయపాలెం మండలం తాళ్ళచెరువు గ్రామంలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని శనివారం రాయల నాగేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మొక్కజొన్నలను కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చి నెల గడుస్తున్న ఇప్పటివరకు కొనుగోలు జరగడంలేదని అన్నారు. రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని దుయ్యబట్టారు. రైతు ప్రభుత్వాన్ని గొప్పలు చెప్పుకునే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరైన సమయంలో మొక్కజొన్నలు కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారు అన్నారు. అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రంలో ఉన్న మొక్కజొన్నలు తడుస్తున్న ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామని చెప్పి హడావిడి తప్ప ఇప్పటివరకు రైతు ఖాతాలో డబ్బులు జమ కాకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధికి అడ్డం పడుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, సర్పంచ్ రాములు, గ్రామ కాంగ్రెస్ నాయకులు నాగేశ్వరరావు, ఆశీర్వాదం ,వెంకటేశ్వర్లు, వెంకన్న, ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపధ్యక్షుడు జి.మోహన్, యూత్ కాంగ్రెస్ మండల కోఆర్డినేటర్ బత్తుల రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు నాగుల్ మీరా, వీరబాబు, మధు, రాము తదిదరులు పాల్గొన్నారు.

తీన్మార్

# సంపాదకీయం

## మెడల్స్ గంగలో విసిరేసినా చలనం రాదేమో..!

మహిళలకు అండదండలు లేవని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మరోమారు నిరూపించుకుంది. ప్రపంచ వ్యాప్తంగా దేశ కీర్తిపతాకన ఎగురేసిన మహిళా రెజ్లర్ల విషయంలో అనుసరిస్తున్న వైఖరి మోడీ లేదా బిజెపి ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్టగా చూడాలి. తప్పు ఎవరిదైనా ఓ బిజెపి ఎంపి తమపట్ల అసభ్యంగా ప్రవర్తిం చాడని, లైంగిక వేధింపులకు గురి చేశాడని ఎలుగెత్తి నెత్తీ నోరు మొత్తుకుంటున్నా..చీమకుట్టినట్లు కూడా లేదు. కనీసం మహిళా ఎంపిలు కూడా వారిపట్ల సానుభూతి చూపడం లేదు. నిజానికి ఇది చిన్న సమస్య కాదు. దేశం తలదించుకునే సమస్య. తమ పతకాలను గంగలో విసిరి పారేస్తామన్నా ప్రభుత్వంలో చలనం కానరావడం లేదంటే..ఇంతకన్నా అవమానం మరోటి ఉండబోదు. బిజెపి ఎంపి బ్రిజ్‌మోహన్ ఇక్కడ దోషి. ఆయన రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు కావడమే అసలు సమస్య. ఈ విషయంలో రెజర్ల ఆరోపణల్లో నిజానిజాలు వెలికి తీయాలి. కానీ అలా జగరడం లేదు. కనీసం వారిని చర్చలకు పిలిచి..సానుకూలతను వ్యక్తం చేయాల్సిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బరితెగించిన పాలనకు



ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. నెలల తరబడి మహిళలు ఆందోళన చేస్తుంటే చేష్టలుడిగిన పాలకులు, ఎంపిలు ఢిల్లీలో చోద్యం చూస్తున్నారు. మహిళా మంత్రులుగా ఉన్న నిర్మలా సీతారామన్,స్మృతి ఇరానీ లాంటి వారంతా వారిని కలసి సమస్య గురించి ఆరాతీసి వుంటే గగౌరవం పెరిగేది. కానీ అలా జరగలేదు. బేఠీపడావో..బేఠీ బచావో అంటున్న మోడీ కూడా ఈ సమస్యను చిన్నదిగానే చూశారు. ఇంతకన్నా రాక్షసత్వం మరోటి ఉండదు. మహిళా రెజ్లర్లను పిలిచి ముందుగా వారు ఆందోళన విరమించేలా చేసి... నిజానిజాలు వెలికితీసివుంటే ప్రభుత్వ సచ్ఛీలత బయటపడేది. ఇకపోతే వారికి అన్ని వర్గాల నుంచి క్రమంగా మద్దతు పెరుగుతోంది. తాజాగా క్రికెటర్లు కూడా పూర్తి మద్దతు ప్రకటించారు. ఇకపోతే ఇటీవల పార్లమెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా వారు ఆందోళనకు దిగి తమ సయస్య తీవ్రతను తెలియచేసే ప్రయత్నం చేశారు. అయితే మహిళా రెజ్లర్లపై రాజధాని ఢిల్లీ వీధుల్లో పోలీసుల కిరాతకం బిజెపి ప్రభుత్వ నిరంకుశానికి పరాకాష్టగా నిలచింది. మన ప్రజాస్వామ్యానికి దేవాల యంగా అభివర్ణించే నూతన పార్లమెంట్ భవన ప్రారంభోత్సవం రోజున రెజ్లర్లపై దమనకాండకు దిగింది. తమను లైంగికంగా, మానసికంగా వేధించిన బిజెపి పార్లమెంట్ సభ్యుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోమనడమే రెజ్లర్లు చేసిన నేరం. బ్రిజ్ భూషణ్‌పై చర్యల కోసం ఐదు వారాలుగా ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద రెజ్లర్లు సత్యాగ్రహ దీక్ష చేస్తున్నారు. మోడీ సర్కారు స్పందించక పోవడంతో నూతన పార్లమెంట్ భవన ప్రారంభోత్సవంనాడు 'మహిళా మహా పంచాయత్'కు పిలుపు నిచ్చారు. పార్లమెంట్‌కు మార్చ్‌గా వెళుతున్న రెజ్లర్లను పోలీసులు బలవంతంగా అడ్డుకొని మహిళలని కూడా చూడకుండా రోడ్లపై ఈడ్చిపారేశారు. ఎక్కడికక్కడ బస్సుల్లోకి ఎత్తిపడేసి వాహనాల్లో కుక్కి పోలీస్ స్టేషన్లకు తిప్పారు. అరెస్టులు చేసి..అక్రమ కేసులు బనాయించారు. బిజెపి ప్రభుత్వ పైశాచికంపై వినేశ్ ఫొగాట్ వంటి వారు కన్నీరు పెట్టుకున్నారు. రెజ్లర్ల ఆందోళనకు మద్దతుగా నిలిచిన ప్రజాసంఘాలకు చెందిన మహిళా నేతలను,రైతు నాయకులను ఢిల్లీ సరిహద్దులు మూసేసి మరీ అడ్డుకున్నారు.ఇంతకన్నా దారుణం.. దౌర్భాగ్యం మరోటి ఉండదు. ఆందోళన చేయడమే నేరమన్నట్లుగా పరిస్థితి కనిపించింది. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షునిగా ఉన్న సమయంలో బ్రిజ్ భూషణ్ మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించారన్న అభియోగం విషయంలో వారు గట్టిగానే నిలబడ్డారు. అటువంటి ఆరోపణలొచ్చిన వెంటనే బాధ్యత గల ప్రభుత్వమేదైనా దర్యాప్తు చేసి నిందితుడిని శిక్షించాల్సింది. కానీ అలా జరగలేదు. తమకు న్యాయం చేయాలని ఏప్రిల్ 23 నుంచి రెజ్లర్లు ఢిల్లీలో ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే పట్టించు కోవడంలేదని వారి ఆందోళనలు చూస్తే అర్థం అవుతోంది. దేశానికి పతకాలు సాధించిన క్రీడాకారులు రోడ్డున పడ్డారన్న బాధ ఏ కోశాన కనిపించడం లేదు. రెజ్లర్ల పోరాటానికి వివిధ వర్గాల నుంచి క్రమేపి మద్దతు పెరుగుతోంది. బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలంటూ 1,150 మందికి పైగా మేధావులు ప్రధానికి లేఖ రాశారు. మూడు నల్ల వ్యవసాయ చట్టాల రద్దు కోసం ఢిల్లీ సరిహద్దుల్లో ఏడాదికిపైగా రైతులు నిర్వహించిన వీరోచిత పోరాటం మాదిరి రెజ్లర్ల ఆందోళన రూపుదిద్దుకుంటోంది. ఎంతగా నిర్బంధం అమలు చేసినా తమ పోరాటం ఆగదని రెజ్లర్లు ప్రకటించి మొక్కవోని దీక్ష కనబర్చడం కంటనీరు పెట్టిస్తోంది. ప్రజాస్వామ్యం, మహిళలు, గగౌరవం, భారత సంస్కృతీ సంప్రదాయాల గగురించి గొప్పలు చెబుతున్న ప్రధాని మోడీవన్నీ వాగాడంబరాలే అని తేలింది. మహిళా రెజ్లర్లపై పోలీస్ దౌర్జన్య కాండకు తోడు.. బిజెపి ఎంపి పట్ల చర్యలు తీసుకునే ప్రయత్నం కానరావడం లేదు. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కు రాజ్యాంగం పౌరులకు కల్పించింది. భావ ప్రకటనా స్వేచ్ఛ ఇచ్చింది. మహిళా రెజ్లర్లు తమను వేధించిన ఎంపి.ని అరెస్టు చేయమంటుండగా, నిందితుడిని వెనకేసుకుని వస్తున్న బిజెపి ఇక మహిళలకు న్యాయం చేస్తుందని అనుకోవడం భ్రమ. రెజ్లర్లను లైంగికంగా వేధించే హక్కు బ్రిజ్ భూషణ్‌కు దఖలు పర్చినట్లుగా ఉందా అనుమానాలు కలుగుతున్నాయి. . ఇప్పటికే ప్రపంచ రెజ్లింగ్ సమాఖ్య, అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐవోసీ) రెజ్లర్లకు అండగా నిలవగా, తాజాగా 1983 వరల్డ్ కప్ హీరోస్ టీం కూడా వారికి మద్దతు తెలిపింది. ఢిల్లీ వేదికగా గత కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్న భారత మహిళా రెజ్లర్లకు 1983లో క్రికెట్ వరల్డ్‌కప్ గెలిచిన జట్టు మద్దతు ప్రకటించింది. ఢిల్లీలో భారతదేశపు ఛాంపియన్‌లు అయిన మహిళా రెజ్లర్లను మ్యాన్ హ్యాండిల్ చేసిన తీరును చూసి మేం చాలా వేదనకు, వ్యాకులతకు గురయ్యాం. ఎంతో కష్టపడి సాధించిన పతకాలను వారు గంగానదిలో పడే యాలనే ఆలోచనకు రావడం ఎంతో బాధపెట్టింది. ఎందుకంటే ఆ పతకాల్లో ఏళ్ల తరబడి చేసిన శ్రమ, త్యాగం, సంకల్పం దాగి ఉంటుంది. అంతేగాక వారు గెలిచిన పతకాలు వారికే కాదు, దేశానికే గర్వకా రణం. ఈ విషయంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని వారు రెజ్లర్లను కోరుతూనే...తమ పూర్తిస్థాయి మద్దతు ప్రకటించారు.

# ఒడిశా రైలు ప్రమాదంపై ఉన్నతస్థాయి దర్యాప్తు

- సహాయక చర్యలను పర్యవేక్షించిన రైల్వే మంత్రి
- తక్షణ సాయం ప్రకటన...ఘటనపై ఆరా తీస్తున్నాం
- రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటన



భువనేశ్వర్,మే3 ఒడిశాలో మూడు రైళ్లు ప్రమాదానికి గురికావడంపై అత్యున్నత స్థాయి దర్యాప్తు నిర్వహిస్తామని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ శనివారం చెప్పారు. సహాయక చర్యలపైనే తాము ముఖ్యంగా దృష్టి సారించామని, బాధితులకు వైద్య సహాయం అందించడమే తమ మొదటి కర్తవ్యమని చెప్పారు.భారతీయ రైల్వేలు విడుదల చేసిన ప్రకటనలో, ఈ ప్రమాదంపై స్వతంత్ర దర్యాప్తు జరుగుతుందని తెలిపింది. సౌత్ ఈస్ట్ సర్కిల్ రైల్వే భద్రతా కమిషనర్ ఏఎం చౌదరి నేతృత్వంలో ఈ స్వతంత్ర దర్యాప్తు జరుగుతుందని తెలిపింది. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ శనివారం మీడియాతో మాట్లా డుతూ, జాతీయ విపత్తు స్పందన దళం బృందాలకు ధన్యవాదాలు తెలిపారు. బాలాసోర్‌లో జరిగిన రైలు ప్రమాదం నేపథ్యంలో హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టి, చురుగ్గా సహాయపడు తున్నందుకు ఎన్‌డీఆర్ఎఫ్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందితో మాట్లాడారు. సహాయక చర్యలపైనే తాము ముఖ్యంగా దృష్టి సారించామని చెప్పారు. జిల్లా అధికార యంత్రాంగం నుంచి అనుమతి వచ్చిన తర్వాత పునరుద్ధరణ చర్యలు ప్రారంభమవుతాయని చెప్పారు. అత్యున్నత స్థాయి దర్యాప్తు నిర్వహిస్తామని, అదేవిధంగా రైల్వే భద్రతా కమిషనర్ స్వతంత్ర దర్యాప్తు చేస్తారని తెలిపారు. అంతకుముందు ఆయన ప్రమాదానికి గురైన రైలు బోగీలను క్షుణ్ణంగా పరిశీలించారు. సంఘటనా స్థలంలో అన్ని వైపులా నడుచుకుంటూ వెళ్లి పరిశీలిం చారు. ఇది అత్యంత దారుణ, విషాదకర దుర్ఘటన అని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, సిబ్బంది సహాయక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. బాధితులకు సాధ్యమైనంత అత్యుత్తమ వైద్య సేవలను అందజేస్తామని చెప్పారు. మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు నష్టపరిహారాన్ని శుక్రవారం ప్రకటించినట్లు తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం అనుమతి వచ్చిన తర్వాత పునరుద్ధరణ చర్యలు ప్రారంభమవుతాయన్నారు. ప్రయాణికుల కోసం గాలింపు, సహాయక చర్యల్లో చురుగ్గా పాల్గొంటున్న ఎన్‌డీఆర్ఎఫ్ అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. తాజా సమాచారం ప్రకారం ఈ ప్రమాదంలో 280 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు తెల ు స్తోంది. సుమారు 900 మంది గాయపడినట్లు సమా చారం. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు చొప్పున, తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులకు రూ.2 లక్షలు చొప్పున, స్వల్పంగా గాయపడినవారికి రూ.50,000 చొప్పున నష్టపరిహారం చెల్లించనున్నట్లు భారతీయ రైల్వేలు ప్రకటించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దారుణంపై తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. బాధితులకు ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి నుంచి సహాయాన్ని ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున, గాయపడినవారికి రూ.50,000 చొప్పున



ఆర్థికసాయం ప్రకటించారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పశ్చిమ బెంగాల్ పర్యటనను అర్థాంతరంగా ముగించుకుని బాలాసోర్‌కు బయల్దేరారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ శనివారం సంఘటన స్థలానికి చేరుకుంటారని టీఎంసీ ఎంపీ డోలా సేన్ చెప్పారు. సహాయక చర్యల్లో పాలుపంచుకోవడం కోసం ఖరగ్‌పూర్ నుంచి అధికారులను ఆమె పంపించారని చెప్పారు. ఒడిశాలోని బాలాసోర్ జిల్లా, బహంగా బజార్ స్టేషన్ సమీపంలో శుక్రవారం సాయంత్రం 6.55 గంటల నుంచి 7 గంటల మధ్యలో ఈ దారుణం జరిగింది. బెంగళూరు-హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ మొదట పట్టాలు తప్పినట్లు తెలుస్తోంది. ఈ రైలు బోగీలు పక్కనే ఉన్న పట్టాలపై పడ్డాయని, ఆ తర్వాత షాలిమార్-చెన్నై కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పి, బెంగళూరు-హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌పై పడిందని, అంతేకాకుండా ఆ పక్కనే పార్క్ చేసి ఉన్న ఓ గూడ్స్ రైలుపై పడిందని తెలుస్తోంది. ఇదంతా కేవలం 5 నిమిషాల వ్యవధిలోనే జరిగిందని చెప్తున్నారు. కోల్‌కతాకు దక్షిణ దిశలో 250 కిలోమీటర్ల దూరంలో, భువనేశ్వర్‌కు ఉత్తర దిశలో 170 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రమాదం జరిగింది. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడానికి కారణాలేమిటో ఇంత వరకు తెలియడం లేదు.

# ఓవైపు ఒడిశాలో ఘోర రైలు ప్రమాదం, దాని వివరాల్ని తెలుసుకుంటూ బాధపడతూనే ఉన్నాం

## ఇలాంటి సమయంలో.. మరో రైలు ప్రమాదం జరగబోయి..

అంతలో ఆగింది. అది కూడా జరిగివుంటే.. మరో దుర్వార్త అయ్యేది. అసలేం జరిగిందంటే... ఆంధ్రప్రదేశ్... సత్యసాయి జిల్లా... కదిరి రైల్వే గేట్ దగ్గర ఈ ప్రమాదం జరిగేదే.నాగర్ కోయిల్ - ముంబై రైలు వచ్చే సమయంలో.. గేట్ దగ్గర ఉన్న గేట్‌మేన్.. గేటు వేయాల్సి ఉంది. కానీ అతను గేటు వెయ్యలేదు. అదే సమయంలో.. వాహనాలు.. రైల్వే ట్రాక్‌ను అటూ ఇటూ దాటుతూ ఉన్నాయి. ఇంతలో ట్రైన్ వచ్చేసింది.రైలు లోకోపైలట్.. దూరం నుంచి.. వాహనాల రాకపోకల్ని చూసి.. సడెన్ బ్రేక్ వేశాడు. దాంతో.. రైలు గేట్ దాకా రాకముందే ఆగిపోయింది. దాంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ ఘటనపై రైల్వే అధికారులు విచారణ ప్రారంభించారు. లోకోపైలట్ రైలును ఆపకపోయి



ఉంటే.. మరో దుర్ఘటనగా దీన్ని చెప్పుకోవాల్సి ఉండేదని అంటున్నారు.అటు ఒడిశా లో జరిగిన ఘోర రైలు ప్రమాదం లో మృతుల సంఖ్య 280కి చేరింది. ఈ ప్రమాదంలో 900 మంది గాయపడ్డారు. ప్రధానిమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ ఘటనా స్థలికి వెళ్లి... తర్వాత ఆస్పత్రుల్లో బాధితుల్ని కలవనున్నారు.

# రైలు ప్రమాదంపై ఎపి ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతి

**- విజయవాడ డివిజన్‌కు చెందిన 52 మంది ఉన్నట్లు గుర్తింపు**

**-ప్రయాణికుల వివరాలపై అధికారుల ఆరా**

అమరావతి, జూన్3 ఒడిషా రైలు ప్రమాదంపై ఎపి ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. రైలు ప్రమాద ఘటనలో ఏపీ ప్రయాణికుల వివరాలపై ప్రభుత్వం ఆరా తీసింది. యశ్వంత్‌పూర్-హౌరా ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడ డివిజన్‌కు చెందిన 52 మంది ఉన్నట్లు గుర్తించారు. కోరమండల్ రైలులో విజయవాడ డివిజన్‌కు చెందిన 48 మంది ఉన్నట్లు సమాచారం. హౌరా ఎక్స్‌ప్రెస్ ఎక్కినవారిలో బాపట్లలో 2, విజయవాడలో 4, చీరాలలో 12, గూడురులో 2, నెల్లూరులో 2, ఒంగోలులో 2, రాజమండ్రిలో 2, తిరుపతిలో 18 మంది ఉన్నట్లు తెలిసింది. ఎపీ ప్రయాణికుల వివరాలపై రైల్వే అధికారులు ఆరా తీశారు. ఎలాంటి సమాచారం లేకపోవడంతో బంధువులు ఆందోళనలో ఉన్నారు. సహాయక చర్యలు ముమ్మరంగా జరుగుతుండడంతో సమాచారం ఇప్పటికిప్పుడే రాదని రైల్వే అధికారులు తెలిపారు. రైలు ప్రమాద ఘటన మృతులు, క్షతగాత్రుల జాబితాలను ఒడిశా అధికారుల నుంచి ఏపీ అధికారులు సేకరించే పనిలో ఉన్నారు.

ఒడిశాలో ఘోర రైలు ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. పశ్చిమబెంగాల్‌లోని షాలిమార్ నుంచి చెన్నై సెంట్రల్ స్టేషన్‌కు ప్రయాణిస్తున్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ (12841) శుక్రవారం రాత్రి 7.20 గంటల సమయంలో పట్టాలు తప్పి గూడ్స్ రైలును ఢీకొంది. దాదాపు 15 కోచ్‌లు పట్టాలు తప్పగా.. వాటిలో ఏడు తిరగబడిపోయినట్టు సమాచారం. వాటిలో కొన్ని పక్కనే ఉన్న మరో ట్రాక్‌పై పడ్డాయి. కొద్దిసేపటికి.. ఆ రెండో ట్రాక్ మీదుగా హౌరాకు వెళ్తున్న బెంగళూరు-హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నంబర్ 12864) ట్రాక్‌పై పడి ఉన్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ కోచ్‌లను ఢీకొంది. ఆ తాకిడికి బెంగళూరు-హౌరా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన నాలుగైదు బోగీలు పట్టాలు తప్పినట్టు సమాచారం. తిరగబడిపోయిన బోగీల కింద వందల మంది చిక్కుకుపోయారు. ఆ బోగీల కింద నుంచి దాదాపు 70 మృతదేహాలను వెలికితీశారు. మృతుల సంఖ్య ఇప్పటికి (జూన్ 3, 2023, 8:40 జీప) 237కి చేరింది. పైగానే ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో



900 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే ప్రమాదం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తిరగబడ్డ కోచ్‌ల కింద చిక్కుకుపోయి.. ఇరుక్కుపోయి.. కాళ్లు, చేతులు తెగి.. కాపాడాలంటూ హృదయవిదారకంగా వారు చేస్తున్న ఆర్తనాదాలు.. చెల్లాచెదురుగా పడిన బోగీలతో ఆ ప్రాంతమంతా భీతావహంగా మారింది.

# నర్సాపూర్ లో రైతు వేదికలో రైతుదినోత్సవం




వెంకటాపూర్, జూన్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవంలో భాగంగా నర్సాపూర్ గ్రామంలో ర్యాలీ చేసుకుంటూ రైతు వేదికలో రైతుదినోత్సవం కార్యక్రమంలో ఇంచెంచెర్వుపల్లి గ్రామం తరుపున పప్పు మధుసూదన్, కామ అశోక్ , కామ సంపత్, చెవుల సోమయ్య, నక్క సాయిలు, రైతులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు అదనపు కలెక్టర్ గణేష్, తహసీల్దార్, ఏఓ, జడ్పీటీసీ, ఎంపీపీ, సొసైటీ చైర్మన్, నర్సాపూర్ క్లస్టర్ 7 గ్రామాల సర్పంచులు, ఈ కార్యక్రమానికి హాజరవడం జరిగింది.బ్రిజ్ భూషణ్ సింగ్ ను అరెస్ట్ చేయాలి

# జిల్లాలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతు దినోత్సవం




ములుగు, జూన్ 03 (తీన్మార్ న్యూస్): ములుగు నియోజకవర్గంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రైతు దినోత్సవం సందర్భంగా ములుగు నియోజకవర్గంలో గ్రామ రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన సమావేశాలలో తెలంగాణ రాష్ట్ర శిశు మరియు గిరిజనాభివృద్ధి సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తో ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్యమంత్రి గారు తెలంగాణ వచ్చుడో - కెసిఆర్ సచ్చుడో అని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఎంత అభివృద్ధి చెందిందో మనం చూస్తున్నాం తెలంగాణ వస్తే ఏమొస్తది అని చాలామంది హేళన చేశారు. కానీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నీళ్లు-నిధులు-నియామకాలు అనే నినాదాన్ని ఎత్తుకొని తెలంగాణ 4 కోట్ల ప్రజలకు ఏకతాటి మీదికి తీసుకువచ్చి తెలంగాణను సాధించారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తెలంగాణలో వందలాది సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ముఖ్యంగా రైతులకు పెట్టుబడి సహాయం రైతు బీమా ఎంతోమంది రైతులకు ఉపయోగపడదని అన్నారు కావున ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుని జరిగే ఎన్నికల్లో ఆశీర్వదించాలని అన్నారు. మన ముఖ్యమంత్రి సంక్షేమం మరియు అభివృద్ధి సమపాలన చేస్తున్నారు. కెసిఆర్ పాలనలో రైతులకు పెద్దపీట వేసారు. రైతుల బాధలను దృష్టిలో పెట్టుకొని రైతులకు ఉచిత కరెంట్, 24గంటల కరెంట్, రైతు బందు, రైతు భీమా వంటి ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చి భారతదేశంలోనే గొప్ప రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేవలం కెసిఆర్ దే అని కొనియాడారు.


# సంద బాబు పార్థివ దేహానికి నివాళులర్పించిన మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్

## ఆర్థిక సహాయంగా 5000 రూ. అందజేత



ములుగు, జూన్ 03 (తీన్మార్ న్యూస్): గత కొన్ని రోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ శుక్రవారం స్వర్గస్తులైన సంద బాబు వారి స్వగ్రామమైన నారాయణపూర్ లోని వారి నివాసంలో సంద బాబు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ సంద బాబుతో ఉన్నటువంటి సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. సామాజికవేత్తగా పలు సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన నిజమైన సామాజిక ఉద్యమకారుడు సంద బాబు మరణం సమాజానికి మరియు పాత్రికేయలోకానికి తీరని లోటు అని అన్నారు. అలాగే సమస్యను పాత్రికేయుడిగా సమాజంలో ఎత్తిచూపడానికి ముందు వరుసలో ఉండే నిస్వార్థమైన పాత్రికేయుడు సంద బాబు అని అన్నారు. దేవుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కుటుంబానికి అన్ని విధాలుగా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారు తెలిపారు. ఇట్టి సంతాప కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పోరిక విజయ్ రామ్ నాయక్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కోకిల మహేష్ పిఎసిఎస్ డైరెక్టర్ బైకని సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వతం ఏది కాదు



చీకటి వెలుగులు శాశ్వతం
కాదు
సుఖ దుఃఖాలు శాశ్వతం కాదు
పగలు ప్రతీకారాలు శాశ్వతం
కాదు
కుట్రలు కుతంత్రాలు శాశ్వతం
కాదు
సంపద అధికారం శాశ్వతం
కాదు
ఆస్తి అహంకారం శాశ్వతం
కాదు
ఆందోళన ఆక్రందన శాశ్వతం
కాదు
కలిమి లేములు శాశ్వతం కాదు
పగలు సెగలు శాశ్వతం కాదు
జీవితంలో సమస్యలు శాశ్వతం
కాదు
సంకల్పం విశ్వాసం నీ శ్వాస
కావాలి
మనోధైర్యమే నీ ఆయుధం
కావాలి

వ్యాకులత ను వదులుకో
పట్టుదల ను పెంచుకో
వెలుతురు తో చీకటి తొలిగేను
జీవితంలో క్రాంతి విరజిమ్మే ను
సంతోషం సంతృప్తి యే జీవన
శైలి కావాలి

నీ ఆలోచన ( కార్యాచరణ)
సమాజానికి స్ఫూర్తి కావాలి

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
సామాజిక ఆర్థిక అధ్యయన
వేదిక
తెలంగాణ ఎకనామిక్ ఫోరమ్
హైదరాబాద్

# ప్రజలపై దేవుడి చల్లని చూపు ఉండాలి

## ఎమ్మెల్యే కందాళ



కూసుమంచి, జూన్ 03 (తీన్మార్ న్యూస్): పాలేరు నియోజకవర్గ ప్రజలపై సీతారామ చంద్ర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. తన సొంత గ్రామం రాజుపేటలో శనివారం సీతారామచంద్రస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ, ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాల్లో కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలో జడ్పిటిసి ఇంటూరి బేబీ, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్, సర్పంచ్ అరుణ వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ రామసహాయం బాలక్రిష్ణ రెడ్డి, జడ్పిటిసి యండవల్లి వరప్రసాద్, ఎంపిటిసి మోదుగు వీరభద్రం, సీనియర్ నాయకుడు మలీడు వెంకటేశ్వర్లు, ఎంపీపీ బొడ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న పూర్ణచందర్ ను పరామర్శించిన జడ్పీ చైర్మన్



ములుగు, జూన్ 03 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా, గోవిందరావు పేట మండలం చల్వాయి గ్రామ పార్టీ అధ్యక్షుడు పూర్ణచందర్ ఇటీవల మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇట్టి విషయం తెలుసుకున్న ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ ముత్య కిడ్నీ ఆస్పత్రి హనుమకొండలో చికిత్స పొందుతున్న పూర్ణచందర్ ను పరామర్శించి చికిత్స విధానం అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడద్దని బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారి కుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఇట్టి పరామర్శ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ తో చల్వాయి గ్రామ సర్పంచ్ ఈసం సమ్మయ్య అధికార ప్రతినిధి బూరెడు మధు రైతు కోఆర్డినేటర్ బొల్లం ప్రసాద్ రైతు కోఆర్డినేటర్ సభ్యులు కొంపెల్లి కృష్ణారెడ్డి మరియు బొడిగె రఘు తదితర టీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# నిడుగుర్తిలో ప్రారంభమైన బడిబాట





మక్తల్, జూన్ 03 (తీన్మార్ న్యూస్): నారాయణపేట జిల్లా మక్త నియోజకవర్గం ఉట్కూర్ మండలంలో రాష్ట్ర విద్యా శాఖ ఆదేశానుసారం నిడుగుర్తి గ్రామంలో బడిబాట కార్యక్రమము విజయవంతంగా కొనసాగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న బోధన విధానం, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, మన ఊరు మన బడి ద్వారా పాఠశాలలో వచ్చిన ఆధునిక ఆహ్లాదకర మార్పుల గురించి తల్లిదండ్రులకు వివరంగా తెలియజేసి తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని చెప్పడం జరిగింది. అనుభవం లేని, పై పై హంగులు చూసి ప్రైవేట్ పాఠశాలలకు విద్యార్థులను పంపించి మోసపోవద్దు అని అన్ని అర్హతలు యోగ్యత అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరడం జరిగింది. మొదటి రోజున 8మంది విద్యార్థులు పాఠశాలలో చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, సిర్పి భీమయ్య, ఉపాధ్యాయులు సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, ఆంజనేయులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఓ వైపు రైలు ప్రమాదం.. మరోవైపు.. బస్సు ఛార్జీల పెంపు..!



ఒడిశా:ఒడిశాలోని బాలాసోర్‌లో జరిగిన రైళ్ల భీకర ప్రమాదంతో పూరీకి వెళ్లే మార్గంలో అటు బంగాల్ నుంచి రైళ్ల రాకపోకలు ఆగిపోయాయి. దీంతో బస్సుల ఛార్జీలు ఆకాశాన్నంటుతున్నాయి. బస్సు యజమానులు ఛార్జీలను ఒక్కసారిగా మూడొంతులకు పెంచేశారని ప్రయాణికులు వాపోతున్నారు.జగన్నాథ్ స్నాన్ యాత్ర' రేపు జరగనుంది. భక్తులు పూరీకి పెద్ద సంఖ్యలో వెళుతుంటారు. బాలాసోర్‌లో జరిగిన రైలు ప్రమాదంతో రైళ్ల రాకపోకలను సౌత్-ఈస్ట్రన్ రైల్వే నిలిపివేసింది. దీంతో ప్రయాణికులు బస్సు మార్గాలను అన?్వషిస్తున్నారు. ఈ అవకాశాన్ని వాడుకుని బస్సు ఛార్జీలను యజమానులు అమాంతం పెంచేశారని ప్రయాణికులు తెలిపారు.భద్రక్, కటక్, పూరీ మీదుగా వెళ్లే బస్సు ఛార్జీ సాధారణంగా రూ.400, 600, 800 ఉండేది. కానీ ప్రస్తుతం రూ.1200 నుంచి 1500 వెచ్చించాల్సి వస్తోందని స్థానికులు తెలిపారు. మరికొంత మంది ఏజెంట్లు రూ.2000 నుంచి 2500 వరకు అడుగుతున్నారని చెబుతున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.ఒడిశాలోని బాలాసోర్‌లో జరిగిన భీకర రైళ్ల ప్రమాదంలో మృతిచెందిన వారి సంఖ్య 280కు చేరింది. బెంగళూరు- హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, షాలిమార్-చెన్నై సెంట్రల్ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్, గూడ్స్ రైలు ఢీకొన్న ఘటనలో 900 మంది గాయపడ్డారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



మక్తల్, జూన్ 03 (తీన్మార్ న్యూస్): శుక్రవారం రాత్రి సమయంలో చిట్యాల గ్రామ శివారులో టిఎస్ 38 1701 గల స్వరాజ్ ట్రాక్టర్ లో అనుమతులు లేకుండా ఇసుకను నింపి మక్తల్ లో అమ్ముకోవడానికి అక్రమంగా తరలిస్తున్న ఇట్టి ట్రాక్టర్ ను పట్టుకొని డ్రైవర్ చిన్న రాజు తండ్రి లింగప్ప నివాసం చిట్యాల మీద కేసు నమోదు చేసినట్లు మక్తల్ ఇన్స్పెక్టర్ పి పర్వతాలు తెలిపారు.

# సంఘసంస్కర్త సంద బాబు మరణరం బాధాకరం

## అంతిమ యాత్రలో పాల్గొన్న సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్



వెంకటాపూర్, జూన్ 03 (తీన్మార్ న్యూస్): సమాజం పట్ల సామాజిక దృక్పథం కలిగిన సంఘసంస్కర్త సంద బాబు మరణం బాధాకరమని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ప్రముఖ రచయిత, పాత్రికేయుడు సంద బాబు మరణించగా శనివారం నారాయణపూర్ (అడవిరంగపూర్) గ్రామంలో ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

సమాజంలోని అసమానతలను రూపుమాపడానికి తన కవిత్వాలలో పరుల కోసం పాటుపడని పాడు జీవితం ఎందుకు అంటూ వితంతు మహిళలు, నిరుపేదల జీవితాలలో వెలుగులు నింపడం కోసం సామాజిక సేవే పరమావధిగా భావించే వ్యక్తిత్వం కలిగిన సంద బాబు మరణం బాధాకరమని తస్లీమా అన్నారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన తస్లీమా మనో ధైర్యంతో ఉండాలని అన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాల, మిల్లర్ల దోపిడీ భరించలేక ధర్నాకు దిగిన రైతన్నలు

- లారీల కొరతను నివారించాలని వేడుకుంటున్న రైతన్నలు
- దోపిడీ వ్యవస్థ పై అరికట్టే అధికారులు లేరా
- మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిటమట రఘు



ఏటూరునాగారం, జూన్ 03 (తీన్మార్ న్యూస్): ఐటీడీఏ ముందు ఎన్హెచ్ రోడ్ జాతీయ రహదారి 163 పై రైతు నాయకుల మరియు చిటమట రఘు అధ్వర్యంలో లారీల కొరతను నివారరించి, కాంటాలు వెయ్యాలని ధర్నా నిర్వహించడం జరిగింది. వరి ధాన్యాన్ని కాంటాలు వేసి వెంటనే కొనుగోలు చేయాలని, లారీల కొరతను నివారించి వరి ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేయాలని, వర్షాకాలంను దృష్టిలో పెట్టుకుని ధాన్యాన్ని మిల్లులకు తొందరగా పంపించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఒక వేళ వర్షాల కారణంగా ధాన్యము తడిస్తే అట్టి ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. యాసంగిలో రైతులు వరి ధాన్యాన్ని పంట పండించి కొమరోలు కేంద్రాలకు తరలించి నెలరోజులు కావస్తున్నా ఇప్పుడు వరకు కాంటాకు వేయలేదని వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. ఏటూరునాగారం మండలంలో వరి ధాన్యాన్ని బస్తాలు నింపి 20 రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు కాంటాలు వెయ్యలేదని అడుగుతే లారీల కొరకు ఉందని కాంటాలు వేస్తే తూకం తక్కువ వస్తుందని లారీలువచ్చిన వెంటనే కొనుగోలు చేస్తామని అన్నారు. అదేవిధంగా గత నెల రోజులుగా వడ్ల కొనుగోలు కేంద్రాలలో వడ్ల ఆరాబోసి మ్యాచర్ వచ్చినప్పుటికి కూడా కాంటాలు వేస్తాలేరని వెంటనే ప్రభుత్వము మరియు జిల్లా కలెక్టర్ స్పందించి రైతుల ఇబ్బందులను తొలగించాలని లారీల కొరతను కూడా నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు వడకాపురం సారయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ వంగపడ్ల రవి, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,చామర్తి మనోజ్ , గౌరక్క, ఉచిత రాజక్క, జాడి సమ్మయ్య, గోగు బాబు, వావిలాల రవిందర్, ప్రసాద్, రాజబాబు, తులసిరం,100 మంది మండలంలోని రైతులు పాల్గోన్నారు.

# బ్రిజ్ భూషణ్ సింగ్ ను అరెస్ట్ చేయాలి

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దహనం



హనుమకొండ, జూన్ 03 (తీన్మార్ న్యూస్): రేజ్జర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్ బూషన్ సింగ్ ను అరెస్టు చేయకపోవడాన్ని నిరసిస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో హనుమకొండ అంబేద్కర్ విగ్రహం దగ్గర మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి మాట్లాడారు. గత 49 రోజులుగా ఢిల్లీలో ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వాళ్ల పోరాటాన్ని అణిచివేయాలని చూడడం సిగ్గుమాలిన చర్య అన్నారు.

బిజెపి ఎంపీని రక్షించేందుకే ప్రభుత్వం ఇప్పటివరకు అరెస్టు చేయలేదన్నారు. ప్రపంచ స్థాయిలో క్రీడల్లో దేశాన్ని ప్రతిష్టలు కాపాడేందుకు, పథకాలు తీసుకొచ్చిన వారి మీద లైంగిక వేధింపులు పాల్పడడం ఏంటని ప్రశ్నించారు. బేటి బడావో బేటి బచావో అంటే మహిళలపై లైంగిక వేధింపులేనా అని ప్రశ్నించారు. ఉన్నత స్థాయిలో ఉన్న ఎంపీ ఈ రకంగా క్రీడాకారులపై వేధింపులకు పాల్పడితే వాళ్లకు రక్షణ లేదని అన్నారు. ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రేజర్లకు రక్షణ కల్పించాలని, బ్రిజ్ భూషణ్ సింగ్ ను అరెస్టు చేసి, ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల విజయకుమార్, సోషల్ మీడియా కన్వీనర్ చిలక జంపన్న, డివైఎఫ్ఐ నాయకులు శివరాత్రి కరుణాకర్, సముద్రాల అనిల్, అనంతగిరి దేవేందర్, బుస్సా పద్మాకర్, సతీష్,లు పాల్గొన్నారు

# నిర్లక్షంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోండి

టెండర్లు పూర్తయినా పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లు

ఆర్అండ్బి ఈఎన్సి రవీందర్ రావుని కలిసిన ఎమ్మెల్యే సీతక్క



ములుగు, జూన్ 03 (తీన్మార్ న్యూస్): శనివారం హైదరాబాద్ లో ఆర్ అండ్ బి ఈఎన్సి రవీందర్ రావుని ములుగు ఎమ్మెల్యే సీతక్క మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు నియోజక వర్గం వెనుకబడిన ప్రాంతం ఈ ప్రాంతంలో అభివృద్ధి కోసం నిధులు మంజూరు అయిన టెండర్ ప్రక్రియ కూడా పూర్తి చేసుకొని పనులు ప్రారంభించ కుండా కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు పనులు ప్రారంభించడం లేదు మారుమూల గ్రామాలకు రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పరిస్థితి ఉందని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని

కొత్త గూడ మండలం ముష్మి నుండి గంగారాం మండలం దుబ్బగుడెం వరకు నూతన రోడ్డుకు 30 కోట్లు కన్నాయి గూడెం మండలం ఆర్ అండ్ బి రోడ్డు నుండి ముప్పన పెల్లి వయా బోరు గూడెం వరకు నిధులు మంజూరు అయిన ఫారెస్ట్ అనుమతులు లేక పనులు ఆగిపోవడం జరిగింది అని వర్ష కాలం సమిస్తున్నందున కనీసం మరమ్మతులకు ముష్మీ రోడ్డుకు ముప్పన పెల్లి రోడ్లకు ఒక్కో రోడ్డుకు 30 లక్షల చొప్పున 60 లక్షలు మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయాలని ఈఎన్సిని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన వారు త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని అన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పి ఎ సి ఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి



మహాదేవపూర్, జూన్ 03 (తీన్మార్ న్యూస్): మహాదేవపూర్ మండలం ఎడపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి భుచ్చక్క భూమయ్య ఆహ్వానం మేరకు వారి కుమారుడు వివాహానికి హాజరై నూతన వధూవరులు దేవరాజు హాసినలను పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి ఆశీర్వదించారు. వారి వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ చంద్ర స్వామి 15వ వార్షిక బ్రహ్మోత్సవాలు





వలిగొండ, జూన్ 03(తీన్మార్ న్యూస్): వలిగొండ మండలం, చిత్తాపురం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి 15వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా వేద పండితులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కందా టి సోమిరెడ్డి, సర్పంచ్ ఏనుగు అంజి రెడ్డి, ఉపసర్పంచ్ పీసరి వెంకటరెడ్డి, మాజీ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, అన్నదాత గంగుల శ్రీనివాస్ రెడ్డి ఆలయ ధర్మకర్తలు, గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు దినోత్సవ సందర్భంగా అంబురాన్నంటిన సంబురాలు

నియోజకవర్గ వ్యాప్తంగా ర్యాలీలు



భూపాలపల్లి, జూన్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా రెండవ రోజు రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అదేశాల.మేరకు శాసనసభ్యులు గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదేశానుసారం భూపాలపల్లి, గణపురం, రేగొండ, శాయంపేట, మొగుళ్ళపల్లి చిట్యాల, టేకుమట్ల, గొరికొత్తపల్లి, మండలంలో ప్రజాప్రతినిధుల సమక్షంలొ రైతులు మరియు నాయకులు పెద్దమొత్తంలో పాల్గొని ట్రాక్టర్లతో ఎడ్ల బండ్లతో ర్యాలీల చేసి ప్రతిఒక్కరికి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఆయా మండలంలో ముఖ్యఅతిదులుగా గండ్ర రమణారెడ్డి మరియు గండ్ర జ్యోతి పాల్గొని రైతుల పక్షనా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రంలో మండలాల ప్రజాప్రతినిధులు రైతులు నాయకులు ఆధికారులు అభిమానులు పార్టి కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గోన్నారు.

# రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ ని గడపగడపకి చేర్చాలి

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్



మంగపేట, జూన్ 03 (తీన్మార్ న్యూస్): ములుగు ఎమ్మెల్యే సీతక్క జిల్లా యూత్ కాంగ్రెస్ రాష్ట్రా అధ్యక్షులు శివసేన రెడ్డి పిలుపు మేరకు ఈ నెల 18న అత్యంత ప్రతిష్టత్మాకంగా ఏర్పాటు చేయబోయే క్విజ్ కాంపిటీషన్ గూర్చి శనివారం మంగపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంనందు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరేందర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా విచ్చేసిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్ మాట్లాడుతూ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్స్ స్పూర్తిగా తెలంగాణ యువశక్తిని మేల్కొల్పే దిశగా సంచలనాత్మక నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకోవడం సంతోషంగా ఉందని, ఈ పోటీకి సంబంధించిన ఆన్లైన్ ప్రాసెస్ ను అంతటిని ప్రతి గ్రామంలో గడప గడప కు చేరవేసి పెద్దలకు కూడా వివరించి ఈ కాంపిటీషన్లో పాల్గొని యువత తమ మేధాశక్తిని పరీక్షించుకొని బహుమతులు పొందేవిధంగా పాటిస్పండ్ చేయాలి అని అదేవిధంగా నేడు మన రాష్ట్రంలో, నిరుద్యోగులకు యువతకు విద్యార్డులకి జరుగుతున్నటువంటి అన్యాయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని జిల్లా వ్యాప్తంగా ఈ పోరాటానికి మద్దతు పలకాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామములో ఉన్న యువకులు ప్రబుత్వ తీరుని సామాన్య ప్రజలకి అవగాహన కల్పించాలని ఆయనా అన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ప్రతి విద్యార్థి కి యువకులకి బడుగు బలహీన వర్గాలన్నిటికి న్యాయం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని ఆయన అభిప్రాయపడ్డారు కాంగ్రెస్ పార్టీకి యువకులు ఎక్కువ మొత్తం లో ఆధారణ అభిమానాన్ని ఇస్తున్నారని ఈ క్విజ్ పోటీలో యువతి యువకులు అత్యధికంగా పాల్గొని బహుమతులు పొందాలని ఆయన అన్నారు. కార్యక్రమములొ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భారత్ కుమారస్వామి, మండల అధ్యక్షులు జంగం భానుచ్చందర్, ఉపాధ్యక్షులు కుర్సం రమేష్, యువజన నాయకులు నైనారపు రాజు, బూర్గుల సతీష్, కిరణ్, సురేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కంచిరావుపల్లి లో అగ్నిప్రమాదం



వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 03(తీన్మార్ న్యూస్): పెబ్బైర్ మండలం, కంచిరావుపల్లి లో భారీ గడ్డివాము లో మంటలు రావడంతో స్థానికులు అప్రమత్తమే వెంటనే 101కు సమాచారం ఇవ్వడంతో ఫైర్ సిబ్బంది మంటలను దుపులోకి తీసుకురావడం జరిగిందన్నారు. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన కావలి విష్ణు ఇంటిదగ్గర పశువుల కోసం ఏర్పాటు చేసుకున్న గడ్డిలో ఒక్కసారిగా మంటలు రావడంతో కన్నీర్ మున్నీరయ్యారు. అగ్ని ప్రమాదంలో గడ్డి విలువ లక్ష రూపాయల పైచిలుకు ఉంటుందని స్థానికులు తెలిపారు. ప్రభుత్వం చొరవ తీసుకొని పశువులకు దాన ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

# వడ్ల కొనుగోలు డబ్బులు ఆలస్యం చేయకుండా రైతుల అకౌంట్లో జమ చేయాలి

– ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి




పెబ్బేరు, జూన్ 03(తీన్మార్ న్యూస్): రైతు సంబరాలలో భాగంగా కంచిరావుపల్లి క్లస్టర్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పెబ్బేరు సింగిల్ విండో డైరెక్టర్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి పాల్గొని రైతుల సమస్యలను ప్రస్తావించి మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేంద్రాలలో వేగవంతం పెంచాలని, కొనుగోలు చేసిన వడ్లకు 20 రోజులైనా అమౌంట్ ను రైతు ల అకౌంట్లో జామ చేయలేదు అని, తొందరగా జామ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం ప్రారంభమవుతుంది కావున సబ్సిడీ విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని ఖరీఫ్ సీజన్ కి అవసరమైన వనరులను సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని, సకాలంలో రైతు రుణమాఫీ జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలుపుతూ పలు సూచనలు చేశారు.

# బడి బాటకు వేళాయే!

● 3-17 వరకు స్పెషల్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్

● ఈనెల 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం

● గతేడాది ప్రభుత్వ బడులు సాధించిన విజయాలపై అవగాహన



పెబ్బేరు, జూన్ 03(తీన్మార్ న్యూస్): మరో 8 రోజుల్లో వేసవి సెలవులు ముగిస్తుండడంతో విద్యార్థులు బడిబాట పట్టనున్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాలల పునఃప్రారంభంపై రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 3 నుంచి 17 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా 3 నుంచి 9వ తేది వరకు ఉపాధ్యాయులు ఆయా గ్రామాల్లో తిరుగుతూ విద్యార్థులను బడిలో చేర్పించేందుకు చర్యలు చేపట్టనున్నారు. గతేడాది పాఠశాలలు సాధించిన విజయాలను చూపిస్తూ ప్రైవేట్‌కు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు ప్రోత్సహించాల్సి ఉంది. అయితే ఇప్పటికే ప్రైవేట్ యాజమన్యాలు గ్రామాల్లో అడ్మిషన్ల ప్రక్రియ షురూ చేశారు. ప్రభుత్వం బడుల్లో మాత్రం ఏటా విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే ముందు నామ మాత్రంగానే కార్యక్రమాలు చేపడుతూ చేతులు దూలుపుకుంటున్నారు. ఈ సారైనా పూర్తిస్థాయిలో పిల్లలను బడిలో చేర్పిస్తారా అనేది వేచి చూడాలి.

ఆచరణలో కనిపించని బడిబయట పిల్లల చేరికలు

పాఠశాలలు పునఃప్రారంభమయ్యే విద్యా సంవత్సరంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ బడిబయట ఉన్న పిల్లల సంఖ్య రోజురోజుకూ పెరుగుతునే ఉంది. పెబ్బేరు మండల కేంద్రంలోని బస్టాండ్, వారాంతపు సంత, ఇతర ప్రాంతాలతో పాటు చెత్తకుప్పల వెంట, హెూటళ్లు తదితర ప్రాంతాల్లో పిల్లలు కనిపిస్తునే ఉన్నారు. బడిబయట పిల్లల్ని బడిలో చేర్పించడమే లక్ష్యంగా పెట్టుకుంటున్నప్పటికీ ఆచరణలో మాత్రం సాధ్యపడడం లేదు.

ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్యా బోధనపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టిచెప్పాల్సి ఉన్నా తూతూ మంత్రంగానే ప్రతీసారి చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. కేవలం ప్రభుత్వ ఆదేశాలను మాత్రం చేపట్టి బడి బయట పిల్లలు సంవత్సరం పొడువునా పాఠశాలలో విద్యను అభ్యసించేలా మాత్రం చూడడం లేదు.

# వరిలో తడి-పొడి విధానం మేలు

- వరిసాగులో తడి పొడి పద్ధతి లాభదాయకం
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- పొలంలో అమర్చుకునే నీటి గొట్టం నిర్మాణ పద్ధతి
- మిథేన్ కాలుష్య కారక నివారణతో అధిక దిగుబడులు
- తడులు తక్కువ దిగుబడి ఎక్కువ
- వరిలో తడి పొడి సాగు విధానంపై అవగాహన
- సిసిఎక్స్ వ్యవసాయ శాస్త్రవేత్త నరసింహారెడ్డి
- వనపర్తి ప్రాజెక్టు ఇంచార్జ్ సిసిఎక్స్ మురళి కృష్ణ

దేవరకద్ర ప్రతినిధి, జూన్ 03(తీన్మార్ న్యూస్): మారుతున్న వాతావరణ పరిస్థితుల వల్ల భూగర్భజలాలపై ఒత్తిడి పెరుగడంతో వరిసాగులో నీటి సామర్థ్య యాజమాన్య పద్ధతులు పాటించాలని,మిథేన్ కాలుష్య కారకం నివారణకు తడి-పొడి సాగు విధానం అవసరమని శాస్త్రవేత్త నరసింహారెడ్డి సూచిస్తున్నారు. కోర్‌కార్బన్ ఎక్స్ సొల్యూషన్స్ హైదరాబాద్ వారి సహాకారంతో తక్కువ నీటితో ఎక్కువ ఉత్పాదకత సాధించే తడి-పొడి విధానం అమలు పద్ధతిపై తెలంగాణ రాష్ట్రం దశాబ్ది ఉత్సవాలు రైతు దినోత్సవం సంబరంలో భాగంగా వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త నరసింహారెడ్డి వరిసాగులో తడి పొడి పద్ధతి లాభదాయకమని, తడి-పొడి పద్ధతిలో రంధ్రాలున్న ప్లాస్టిక్ గొట్టాన్ని ఉపయోగించి పొలంలో ఉన్న నీటి మోతాదును గుర్తించి అవసరమైన నీటిని ఇవ్వాలని అన్నారు. పైపు కొట్టాలి అరడుగు లోతు వరకు భూమి లోపలికి దించుకోవాలి. గొట్టం లోపల మట్టిని తీసివేయాలి. గొట్టం రంధ్రాల గుండా నీరు లోపలికి ప్రవహించి ఇలా అమర్చిన గొట్టం నీటిమట్టాన్ని సూచిస్తుంది. ఈ గొట్టాన్ని పొలంలో గట్లకు దగ్గరగా అమర్చుకోవడం వల్ల ప్రతి రోజు చూసుకోవడానికి సులువుగా ఉంటుందని తెలిపారు. వరి నాటు వేసిన తర్వాత సుమారు 1 నుంచి 2 వారాల తర్వాత తడి-పొడి పద్ధతి పాటించాలని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సగం కంటే ఎక్కువ జనాభా ప్రధాన ఆహారంగా వాడే వరి పంటను సాగు చేయడానికి ఎక్కువ మోతాదులో నీరు అవసరం. సంప్రదాయ పద్ధతిలో కిలో బియ్యం ఉత్పత్తి చేయడానికి 3000 నుండి 5000 లీటర్ల నీరు అవసరం అవ్తుంది. ఇది ఇతర ఆహార ధాన్యాల



ఉత్పత్తికి అయ్యే నీటి వినియోగం కంటే 2-3రెట్లు అధికం కాబట్టి తక్కువ నీటితో ఎక్కువ ఉత్పాదకత సాధించాల్సిన అవసరం ఎంతైనా వుంది. తక్కువ నీటి వినియోగంతో దిగుబడులు తగ్గకుండా వరి పంటను సాగు చేయడానికి అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ వారు తడి పొడి విధానాన్ని రూపకల్పన చేసారు. తడి-పొడి సాగు పద్ధతిలో నీటి యాజమాన్యం అనగా



"క్రమంగా నీరు పెట్టడం మరియు ఆరబెట్టడం అని తెలిపారు.

**పాటించాల్సిన జాగ్రత్తలు**

చౌడు నేలల్లో తడి-పొడి విధానం పాటించకూడదు. నీటిగొట్టం అమర్చేటప్పుడు నాగటి సాలు కింద గట్టి పొర పాడవకుండా జాగ్రత్తగా అమర్చుకోవాలి.నీటి గొట్టంలోని మట్టిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలి. వరి పంట కంకి ఏర్పడే సమయంలో 10 రోజుల వరకు సాధారణ పద్ధతిలాగానే నీటిని పెట్టుకోవాలి.

**లాభాలు**

మిథేన్ కాలుష్య కారకం విడుదల తగ్గుతుంది. హైడ్రోజన్ సల్ఫైడ్ వల్ల వరి పంటకు హాని కలుగకుండా ఉంటుంది. 15 నుంచి 30 శాతం నీటి వినియోగం తగ్గడంతో పాటు, పంట వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెంది చీడపీడలు, దోమ ఉధృతిని తట్టుకుంటుంది. చేను భూమిపై పడకుండా ఉంటుంది. నేల భౌతిక పరిస్థితులు మెరుగుపడడమే కాకుండా యంత్రాలతో కోతకు అనుకూల పరిస్థితులుంటాయి .వరి కంకుల సంఖ్య ఎక్కువగా వుండడం వల్ల చేను మీద పడిపోదు. కరెంట్ ఖర్చు, సాగు ఖర్చు తగ్గుతాయి.

# రైల్వే ప్రమాదంపై ప్రధాని ఉన్నతస్థాయి సమీక్ష

## ఘటనాస్థలిలో రైల్వే మంత్రి అశ్విన్ - హాయకచర్యలను స్వయంగా పర్యవేక్షించిన మంత్రి

న్యూఢిల్లీ/బాలాసోర్,జూన్3 :రైలు ప్రమాదంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి సమీక్షించారు. పరిస్థితిని స్వయంగా సమీక్షించేందుకు, సహాయ కార్యకలాపాలను పర్యవేక్షి ంచేందుకు ప్రమాద స్థలానికి బయలుదేరారు. మొదట ప్రమాద స్థలాన్ని సందర్శించి, ఆ తర్వాత కటక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారిని పరామర్శిస్తారు. ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదంలో 233 మంది చనిపోగా 900మందికిగా పైగా గాయాలయ్యాయి. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రధాని మోడీ, ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్, పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఇదిలావుంటే ఒడిశాలో శుక్రవారం రాత్రి జరిగిన రైలు ప్రమాదం జరిగిన సంఘటనా స్థలానికి శనివారం రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చేరుకుని అక్కడి పరిస్థితులపై ఆ జిల్లా యంత్రాగంతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'రైలు ప్రమాదంపై విచారణ జరిపేం దుకు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటిం చాము. రైల్వే సేఫ్టీ కమిష నర్‌ని పిలిపించి, ఆయ నతో కూడా విచారణ జరిపి ప్రమాదానికి గల కారణాలను గుర్తించేందుకు ప్ర య త్నిస్తున్నామన్నారు. ప్రస్తుతం దృష్టి అంతా రెస్క్యూ ఆపరేషన్, గాయపడిన వారికి చికిత్స



చేయడం పైనే ఉందన్నారు. మరణించిన వారి కుటుం బాలకు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాము. నిన్న రాత్రి నుంచి రైల్వే జాతీయ విపత్తు దళం, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం, రాష్ట్ర ప్రభుత్వ బృందాలు సహాయక చర్యల్లో నిమగమై ఉన్నాయని ఆయన అన్నారు. ఈ పెను విషాదానికి సంబంధించి ప్రతిపక్షా లు రైల్వే మంత్రిని తన పదవికి రాజీనామా చేయాలని పట్టుబడుతున్నాయని మీడియా ప్రతినిధులు అశ్విని వైష్ణవ్‌ని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు సమాధా నంగా.. 'ప్రస్తుతం నా దృష్టి అంతా రెస్క్యూ రిలీఫ్‌పై పెట్టాలి.' అని అశ్విని వైష్ణవ్ బదులిచ్చారు. జిల్లా యంత్రాంగం క్లియరెన్స్ ఇచ్చిన వెంటనే పునరుద్ధరణ పనులు ప్రారంభిస్తామని ఆయన అన్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు విచారణ పూర్తయిన తర్వాతే తెలుస్తుంది అని బాలసోర్ కలెక్టర్ మీడియా ప్రతినిధులకు తెలిపారు.

# ఈ దశాబ్దంలో ఇదే అతిపెద్ద రైలు ప్రమాదం

## గతంలో జరిగిన ప్రమాదాలను మించి ప్రారణనష్టం

న్యూఢిల్లీ/బాలాసోర్,జూన్3:గత దశాబ్ద కాలంలో జరిగిన రైలు ప్రమాదాలలో ఒడిశా రైలు ప్రమాదం అతిపెద్దదని తెలుస్తోంది. మే 22న హంపి ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో, కార్గో రైలు హుబ్లీ-బెంగళూరు హంపి ఎక్స్‌ప్రెస్ ఆంధ్రప్రదేశ్‌కి సమీపంలో ఢీకొన్నాయి. రైలు నాలుగు బోగీలు పట్టాలు తప్పడం వాటిలో ఒకటి మంటలు చెలరేగడం వల్ల దాదాపు 25 మంది మరణించారు 43 మంది గాయపడ్డారు. 2014 మే 26న ఉత్తరప్రదేశ్‌లోని సంత్ కబీర్ నగర్ ప్రాంతంలో, గోరఖ్‌పూర్ వైపు వెళుతున్న గోరఖ్‌ధామ్ ఎక్స్‌ప్రెస్, ఖలీలాబాద్ స్టేషన్‌కు సమీపంలో ఆగి ఉన్న గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఈ ఘటనలో 25 మంది మరణించగా.. 50 మందికి పైగా గాయపడ్డారు. 2016 నవంబర్ 20న ఇండోర్-పాట్నా ఎక్స్‌ప్రెస్ 19321 కాన్పూర్‌లోని పుఖ్రాయాన్ సమీపంలో పట్టాలు తప్పడంతో దాదాపు 150 మంది ప్రయాణికులు మరణించగా..మరో150 మందికి పైగా గాయపడ్డారు. 2017 ఆగస్టు 23న ఉత్తరప్రదేశ్‌లోని ఔరైయా సమీపంలో ఢిల్లీకి వెళ్లే కైఫియత్ ఎక్స్‌ప్రెస్ తొమ్మిది రైలు కోచ్‌లు పట్టాలు తప్పడంతో కనీసం 70 మంది గాయపడ్డారు. ఆగస్ట్ 18న పూరీ-హరిద్వార్ ఉత్కల్ ఎక్స్‌ప్రెస్ ముజఫర్‌నగర్‌లో పట్టాలు తప్పడంతో 23 మంది మరణించగా దాదాపు 60 మంది గాయపడ్డారు. 2022 జనవరి 13న, పశ్చిమ బెంగాల్‌లోని అలీపుర్‌దువార్‌లో బికనీర్-గౌహతి ఎక్స్‌ప్రెస్ కనీసం 12 కోచ్‌లు పట్టాలు తప్పడంతో తొమ్మిది మంది మరణించగా 36 మంది గాయపడ్డారు. 2023 లేటెస్ట్ గా జూన్ 2న బెంగళూరు -హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, షాలిమార్-చెన్నై సెంట్రల్ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్, గూడ్స్ రైలుతో ఒడిశాలో జరిగిన ఘోర ట్రిపుల్ రైలు ప్రమాదంలో250మరణించాగా 900 మందికి పైగా గాయపడ్డారు.

# క్రమంగా పెరుగుతున్న మృతుల సంఖ్య

## ప్రమాద రైలును మరో రైలు ఢీకొనడంతోనే తీవ్రత



భువనేశ్వర్,జూన్3 ఒడిశా రైలు ప్రమాదంలో మృతుల సంఖ్య అంతకం తకూ పెరుగుతోంది. ఇప్పటి వరకు 250 వరకు మృతి చెందినట్లు తెలుస్తోంది. సహాయక చర్యల్లో ఎన్డీఆర్ఎఫ్ తో పాటు ఆర్పీ పాల్గొంటుంది. క్షతగాత్రులకు భువనేశ్వర్, బాలేశ్వర్, భద్రక్, మయూర్ భంజ్, కటక్ లోని ఆసుపత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. అయితే గతంలో ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదంలో ఒకటి కాదు..మూడు రైళ్లు కొట్టుకున్నాయి. అసలు ఈ ప్రమాదం ఎలా జరిగింది..దానికి కారణాలేంటి..రైలు ప్రమాదం ఎలా జరిగిందన్న చర్చ సాగుతోంది.

బెంగళూరు నుంచి పశ్చిమ బెంగాల్‌లోని హావ్‌డాకు వెళ్తున్న బెంగళూరు- హావ్‌డా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ బాలేశ్వర్ సమీపంలోని బహానగా బజార్ వద్ద జూన్ 2వ తేదీ శు క్రవారం రాత్రి 7 గంటలకు పట్టాలు తప్పింది. దీంతో దాని పలు బోగీలు పక్కనే ఉన్న ట్రాక్‌పై పడిపోయాయి. అయితే అదే ట్రాక్ పై 120 కిలో మీటర్ల వేగంతో వస్తున్న షాలిమార్-చెన్నై సెంట్రల్ కోరమండల్ ఎక్స్‌ప్రెస్.. హావ్‌డా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఢీకొట్టింది. దీతో కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌కు చెందిన 15 బోగీలు ఒక్కసారిగా బోల్తాపడ్డాయి. బోల్తాపడ్డ కోరమండల్ కోచ్‌లను పక్కనున్న ట్రాక్‌పై దూసుకొచ్చిన గూడ్సు రైలు ఢీకొంది.మూడు రైళ్లు ఒకదానితో ఒకటి ఢీకొట్టుకోవడంతో ప్రమాదం తీవ్రత భారీగా పెరిగింది. ఈ ప్రమాదంలో బోగీలు ఎగిరిపడ్డాయి. అందులోని ప్రయాణికులు ట్రాక్ పై చెల్లాచెదురుగా పడిపోయారు. ప్రమాదానికి గురైన సమయంలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ కోల్‌కతా నుంచి చెన్నైకి వెళ్తోంది.

# ఈదుగాలుల బీభత్సం

## చేపలవేటకు వెళ్లిన మత్స్యకారుడి మృతి

నల్గొండ,మే3: చేపల వేటకు వెళ్లిన ఓ మత్స్య కార్మికుడు ఈదురుగాలులకు తెప్పపై నుంచి నీళ్లలో పడి చనిపోయాడు. మాడుగుల పల్లి మండలం పెద్దదేవులపల్లికి చెందిన అంబటి నాగరాజు (35) నల్గొండ పరిధిలోని పానగల్లులో ఉంటున్నాడు. పక్కనే ఉన్న ఉదయసముద్రంలో రోజు మాదిరిగానే గురువారం సాయంత్రం చేపల వేటకు వెళ్లాడు. చెరువు మధ్యలోకి వెళ్లిన తర్వాత ఈదురుగాలులు మొదలవడంతో తెప్ప పైనుంచి నీటిలో పడిపోయాడు. ఒడ్డుకు చేరేందుకు ఈదుకుంటూ వస్తుండగా ఎదురుగాలులు, అలలకు తట్టుకోలేక నీటిలో మునిగిపోయాడు. గురువారం రాత్రి వరకు గాలించినా దొరకలేదు. శుక్రవారం పానగల్ ఉదయ సముద్రం చెరువులో డెడ్?బాడీ లభ్యమైంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నల్లగొండ టూ టౌన్ ఎస్సై రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

# శవాన్ని డోర్ డెలివరీ చేసి.. అంత్యక్రియల ఖర్చుల కోసం 35 వేలు పెట్టి.. ఎస్కేప్

ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం ముటుకుల గ్రామంలో 35 ఏళ్ళ ఉప్పు శ్రీను అనే వ్యక్తి మృతదేహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు కారులో తీసుకొచ్చి డోర్ డెలివరీ చేశారు.ఒంటిపై గాయాలతో అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఇంటి ముందు పడి ఉన్న శ్రీను మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు నిర్ఘాంతపోయారు. అంతే కాకుండా మృతదేహం పక్కన 35 వేలు ఉంచి దహన సంస్కారాలు చేయడానికన్నట్టుగా డబ్బులు ఉంచడంతో గ్రామస్తులు ఎక్కడో చనిపోతే ఇక్కడకు తీసుకొచ్చి పడేశారని అనుమానిస్తున్నారు.

# ఎన్హెచ్ఆర్సి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

## ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

ములుగు, జూన్ 02 (తీన్మార్ న్యూస్): జూన్ రెండు తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిటీ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా తెలంగాణ అవతరణ దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ములుగు జిల్లా కేంద్రంలో ములుగు పట్టణ అధ్యక్షులు కూరాకుల బాలకృష్ణ, ములుగు మండల అధ్యక్షులు అజ్మీర దేవ్ సింగ్ ల ఆధ్వర్యంలో పతాకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్హెచ్ఆర్సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పాల్గొనగా ములుగు జిల్లా అధ్యక్షులు పాల్తీయ రాజశేఖర్ నాయక్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ స్వరాష్ట్రం భోగాలు అనుభవించే కొంతమంది చేతిలోకి వెళ్లిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు, నీళ్లు, నియామకాలు అని స్వరాష్ట్రం కోసం కలలు కంటే ఆ కలలు ఆవిరైపోయాయని, అక్రమార్కులు, అవినీతిప రులు రోజురోజుకు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని దీని పట్ల ప్రభుత్వం కూడా చూసి చూడనట్టు వ్యవహ రిస్తుందని ఆయన అన్నారు. చాలామంది అధికారులు తమ ఉద్యోగ ధర్మాన్ని వదిలి అక్రమ సంపాదన కోసం దోచుకునే ప్రయత్నం కోసమే ముందడుగు వేస్తున్నారని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ మనుగడ కోసం, అస్తిత్వం కోసం సామాజిక తెలంగాణ కోసం మరో సత్యాగ్రహ ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ మేధావి వర్గానికి డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి శనిగరపు ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి సాదు రాకేష్, ఉపాధ్యక్షులు రతన్ సింగ్, మండల నాయకులు చాపర్తి రాజు, సంగ శివ, ఎండి అరిఫ్, దేవేందర్, వెంకటాపూర్ మండల అధ్యక్షులు బొచ్చు రాజేందర్, తోట రమేశ్, పోరిక రమేశ్, కందగట్ల ప్రభాకర్, ఎండి ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గోవిందరావుపేట మండలంలో మండల ప్రధాన కార్యదర్శి బోడ హట్యానాయక్ ఆధ్వర్యంలో మంగపేట మండలంలో మండల అధ్యక్షులు గాదె శ్రీనివాసచారి అధ్యక్షతన జిల్లా ఉపాధ్యక్షులు

కుంట ఏడుకొండలు మరియు మండల కమిటీ కార్యవర్గ సభ్యులు, గ్రామ కమిటీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని తెలంగాణ అవతరణ దినోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేశారు.



# క్రియాశీలకంగా పనిచేసే యువతకు పార్టీలో ప్రముఖ స్థానం కల్పిస్తాం

- మండల యువజన విభాగాలు రద్దు
- త్వరలో జిల్లా పూర్తి కార్యవర్గం ప్రమాణ స్వీకారం
- జిల్లా అధ్యక్షులు, నియోజక వర్గ ఇంచార్జి,జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్



ములుగు, జూన్ 02 (తీన్మార్ న్యూస్): రానున్న ఎన్నికల్లో ములుగు నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేసి విజయభేరి మోగించాలని అందులో భాగంగానే ములుగు జిల్లాలోని క్రియాశీల యువతకు ప్రముఖ స్థానం కల్పించేందుకు ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ నూతన నిర్ణయాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ప్రస్తుతం జిల్లాలోని అన్ని మండలాలలో ఉండబడిన మండల యువజన

విభాగాలను రద్దు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు నూతన మండల యువజన కార్యవర్గాలను త్వరలో ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ఈ క్రమంలో పార్టీ కోసం పూర్తి సమయం కేటాయించి ఎన్నికల వ్యూహరచనలో తనతో పాలుపంచుకునే యువతకు ప్రముఖ ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు అది త్వరలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యవర్గం పూర్తిస్థాయిలో ప్రకటించి వారిచే ప్రమాణస్వీకారం కూడా చేయించనున్నట్లు ప్రకటించారు.

# కేయు పరిపాలన భవనంలో రాష్ట్ర 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## అనంతరం సేనాట్ హాల్ లో సాంస్కృతిక కార్యక్రమాలు








హన్మకొండ కేయు, జూన్ 02 (తీన్మార్ న్యూస్): మంచి, ఉత్తమ పరిశోధనలకు పెద్ద పీఠ వేస్తున్నది కాకతీయ విశ్వవి ద్యాలయం అని కాకతీయ విశ్వవిద్యా లయ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. శుక్రవారం విశ్వవి ద్యాలయ పరిపాలన భవనంలో తెలంగాణా రాష్ట్ర 10వ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య టి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచేసి బోధనా, బోధనేతర ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులును ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణా రాష్ట్రం దేశంలోనే ఒక మోడల్ గా ఉందన్నారు. 10 సంవత్సరాల కాలంలో ఎన్నో విజయాలు సాధించామని ఈ సందర్భంగా గుర్తు చేసారు. విశ్వవిద్యాల యం న్యాక్ పీర్ టీంను విజయవంతంగా పూర్తీ చేసిందన్నారు. బ్రిటిష్ వెల్ష్ యూనివర్సిటీలతో అవగహన ఒప్పందం కుదుర్చుకోవటం గొప్ప పరిణామమని తెలిపారు. అంతర్జాతీయ సదస్సులు జూన్/జూలై నెలలో నిర్వహిస్తామని, సెప్టెంబర్ నెలలో ఇండియన్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని, ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ కు కుడా ఆతిధ్యం

ఇవ్వనున్నట్టు తెలిపారు. బాలికల వసతి గృహాలకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. విశ్వవిద్యాలయ భూమి ఆవగింజంత కుడా పోనివ్వబోము అని తెలిపారు. కాంపౌండ్ గోడ నిర్మాణం, మొదటి రెండవ గేటు ల మధ్య రోడ్డు విస్తరణ, దినసరి వేతన ఉద్యోగుల వేతనాల పెంపు, పి.ఆర్.సి అమలు, పార్ట్ టైం ఉద్యోగుల కన్వర్షన్, దివ్యంగ విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ నిర్మాణం, పిహెచ్డి కేటగిరీ 2 ప్రక్రియ పూర్తీ ముందు ఉన్న అంశాలు అన్నారు. అనంతరం సేనాట్ హాల్ లో విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం వాలంటీర్ లు విద్యా హాసిని, అంజలి, కీర్తి, చిరంజీవి, హరిప్రియ, ప్రేమ కుమార్ లు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య టి మనోహర్, ఆచార్య పి మల్లారెడ్డి, ఆచార్య సుమతి ఉమా మహేశ్వరి, డాక్టర్ ఎం నాగేంద్ర బాబు, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరుల యాదిలో తెలంగాణ

## రాష్ట్ర అవతరణ వేడుకల్లో ఎంపీపీ బి రాణి బాయి రామారావు



మహాదేవపూర్, జూన్ 02 (తీన్మార్ న్యూస్): మహాదేవపూర్ మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఎంపీపీ బి.రాణీబాయి రామారావు అధ్వర్యంలో శు క్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద తాత్కాలికంగా నిర్మించిన తెలంగాణ అమర వీరుల స్తూపం వద్ద పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భగా ఎంపీపీ రాణీబాయి రామారావు మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత కేసీఅర్ సుధీర్ఘ కాలం శాంతియుతంగా, అహింస మార్గంలో తెలంగాణా రాష్ట్రము సాధించారని అన్నారు. సుమారు 1200 మంది తెలంగాణ బిడ్డలు ఆత్మ త్యాగం చేశారని , వారి త్యాగం వల్లనే నేడు మనం, మన రాష్ట్రం స్వేచ్ఛగా సుభిక్షంగా ఉన్నామని అన్నారు. అమర వీరుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆశిస్తూ పూలు వేసి నివాళులు అర్పించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కళ్యాణ లక్ష్మి , షాదిముబారక్, వృద్ధులకు 2016, వికలాంగులకు 3016 ఇస్తున్న ఘనత కెసిఆర్ గారిదే అని అన్నారు. రాష్ట్రం వచ్చిన తరువాత మండలంలో వివిధ అభివృధి కార్యక్రమాలు చెపించిన ఘనత మ నాయకుడు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ గారిది అని అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో తహాసిల్దార్ మాధవి, ఎంపిడిఓ రవీంద్రనాథ్, గ్రామ సర్పంచ్ శ్రీపతి బాపు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బి. లక్ష్మారెడ్డి, మండల కో.ఆప్షన్ సభ్యులు మసూద్ అలీ,సీ డీ పీ ఓ రాదికారెడ్డి, ఎంపీఓ ప్రసాద్, ఏ పీ ఓ రమేష్, ఏ పీ ఎం రవీందర్, డీ. టీ కృష్ణా, ఎన్ వై సీ అధ్యక్షులు ప్రభాకర్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు లింగాల రామయ్య, మెరుగు శేఖర్, దబ్బెట రవీందర్, చకినరపు చందు, పాత్రికేయులు, ఐ సీ డీ ఎస్, ఐ కే పీ, రెవెన్యూ, పంచాయితీ రాజ్ సిబ్బంది, గ్రామ ప్రముఖులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ ని విజయవంతం చేద్దాం

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్



మంగపేట, జూన్ 02 (తీన్మార్ న్యూస్): ములుగు ఎమ్మెల్యే సీతక్క జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రవిచందర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్సార్ ఖాన్ ఆదేశానుసారం ఈ నెల 18న జరిగే క్విజ్ కాంపిటీషన్ గూర్చి శుక్రవారం మంగపేట మండలంలోని తిమ్మంపేట గ్రామంలో యూత్ కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరెందర్ మాట్లాడుతూ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్స్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేల్కొల్పే దిశగా సంచలనాత్మక నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకోవడం సంతోషంగా ఉందని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్ అన్నారు. ఈ పోటీకి సంబంధించిన ఆన్లైన్ ప్రాసెస్ ను అంతటిని ప్రతి గ్రామంలోని యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్దలు వివరిస్తారని ఈ కాంపిటీషన్లో పాల్గొని యువత తమ మేధాశక్తిని పరీక్షించుకొని బహుమతులు పొందాలని ఆయన ఆశించారు. అదేవిధంగా నేడు మన రాష్ట్రంలో , నిరుద్యోగులకు యువతకు విద్యార్ధులకి జరుగుతున్నటువంటి అన్యాయానికి, వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని జిల్లా వ్యాప్తంగా ఈ పోరాటానికి మద్దతు పలకాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామములో ఉన్న యువకులు ప్రభుత్వ తీరుని సామాన్య ప్రజలకి అవగాహన కల్పించాలని ఆయనా అన్నారు రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ప్రతి విద్యార్థికి యువకులకి బడుగు బలహీన వర్గాలన్నిటికి న్యాయం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి యువకులు ఎక్కువ మొత్తంలో ఆధారణ అభిమానాన్ని ఇస్తున్నారని ఈ క్విజ్ పోటీలో యువతి యువకులు అత్యధికంగా పాల్గొని బహుమతులు పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములొ యూత్ మండల ప్రధానకార్యదర్శి చెట్టుపల్లి ముకుందాం,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైప లాలయ్య,బోడ బొర్రయ్య,నగేష్,యూత్ నాయకులు కిరణ్, నందన్, శివ, చందు, బేత శ్రీనివాస్ తిరుపతి, ఆగ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాలు అమరవీరులై.. భోగాలు తెలంగాణ ద్రోహులై..!

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ నాయకురాలు జక్కుల కొమురక్క




హన్మకొండ, జూన్ 02 (తీన్మార్ న్యూస్): సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యకర్తల సమావేశం సబ్ డివిజన్ నాయకులు బట్టు నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై కొమురక్క మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ధి దినోత్సవాలు కాదు ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబాలను విస్మరించి ఉత్సవాలు ఎంత ఘనంగా జరుపుకున్నా ఉపయోగం లేదని, ఉద్యమకాలంలో సబ్బండ కులాలు, జాతులు ఒక్కతాటి మీదకొచ్చి ఉద్యమాన్ని ఉధృతిని పెంచిన కారణంగానే తెలంగాణ ఆర్భవించిందని, ఏ ఒక్కరి వల్ల తెలంగాణ రాలేదని అమరుల త్యాగాలు ఉద్యమకారుల జీవితాలను ప్రాణంగా పెట్టి పోరాడినందునే నేడు పాలకులు అనుభవిస్తున్న అధికారమని, ఇప్పటికీ ఉద్యమకారులు కేసులు అనుభవిస్తున్నారని ఉద్యమ కాలంలో ఉద్యమమే జీవితంగా పనిచేసిన ఉద్యమకారులను గుర్తించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేతకాని రాకేష్, మాదార్, బట్ట మేకల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు




కూసుమంచి, జూన్ 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర సర్వముకోభివృద్ధి సీఎం కెసిఆర్ తోనే సాధ్యమైందని, సీఎం కెసిఆర్ నాయకత్వంలో జరిగిన ప్రత్యేక రాష్ట్ర పోరాటం ఫలితమే ప్రత్యేక రాష్ట్రం అని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవిర్భవా దినోత్సవ సందర్భంగా దశాబ్ద ఉత్సవాలను ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేసి ఉత్సవాలను ప్రారంభించారు. 21 రోజులపాటు జరగనున్న ఉత్సవాలను అధికారులు ప్రజలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ ప్రవేశపడుతున్న సంక్షేమ పథకాలు చారిత్రాత్మకమైనయని తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిలా తయారైందని అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్ జాతీయ జెండా ఎగరవేసి దశాబ్ద ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి న్యాయం జరిగిందని రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచి సీఎం కేసీఆర్ ని సీఎం చేయాలని ఆకాంక్షించారు. అలాగే చేగోమ్మ గ్రామంలోనీ పిఎసిఎస్ లో చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ ప్రాథమిక వ్యవసాయ కార్యాలయం లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల పోరాట ఫలితంతో సొంత రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలలో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా రైతులకి పచ్చి విత్తనాలను పంపిణీ చేశారు. త్వరలోనే ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి సహకారంతో గోదాం నిర్మించబోతున్నట్లు తెలిపారు.




## పసిడి ప్రియులకు అలర్ట్..
### శనివారం బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసా..!

పసిడి అంటే ఇష్టపడని మగువలు ఉండరు. ఎంత బంగారం ఉన్నా.. ఇంకా కావాలి ఇంకా కావాలి అనే కోరిక మహిళల్లో బీభత్సంగా ఉంటుంది. ధరలు ఎక్కువున్నా సరే..షాపుల్లోకి వెళ్లి కొనేస్తారు. శనివారం బంగారం ధరల రేట్ల విషయానికొస్తే.. ఇండియాలో అనేక నగరాల్లో పసిడి రేట్లు 24 క్యారెట్లకు రూ.60,000 కంటే పైగానే ఉన్నాయి.

ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.61,250గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.56,150. మరోవైపు కిలో వెండి ధర రూ.73,400గా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.61,150, , 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.56,050గా ఉన్నాయి. ముంబైలో 24 క్యారెట్ల



బంగారం 10 గ్రాములు ధర రూ.61,100, 22 క్యారెట్ల 10 గ్రాములు ధర రూ.56,000గా ఉంది.

## టాటా మెమోరియల్ సెంటర్‌కు ఐసిఐసిఐ బ్యాంక్ రూ.1,200 కోట్ల విరాళం



దేశవ్యాప్తంగా క్యాన్సర్ చికిత్స, పరిశోధనా కేంద్రాలను నిర్వహిస్తున్న ప్రముఖ సంస్థ , టాటా మెమో రియల్ సెంటర్ (టీఎంసీ)కి రూ.1,200 కోట్లు విరాళంగా అందించేందుకు కట్టుబడి ఉన్నట్లు ఐసీఐసీఐ బ్యాంక్ ప్రకటిం చింది.ఈ నిబద్ధతను తెలియజేసేందుకు ఐసీఐసీఐ ఫౌండేషన్ టీఎంసీ తో ఒప్పందం కుదుర్చుకుంది.ఈ సందర్భంగా ఐసిఐసిఐ బ్యాంక్ ఛైర్మన్ గిరీష్ చంద్ర చతుర్వేది మాట్లాడుతూ. ఐసిఐసిఐ బ్యాంక్‌కు దేశ సేవ పరంగా సుదీర్ఘ వారసత్వం ఉందన్నారు. ఈ సిద్ధాంతానికి అనుగుణంగా, పర్యావరణ పరిరక్షణ, సుస్థిర జీవనోపాధికి నైపుణ్యాభివృద్ధి, అందుబాటులో ఆరోగ్య సంరక్షణ, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లలో వివిధ కార్యక్రమాల ద్వారా పౌరుల శ్రేయస్సును మెరుగు పరచడానికి ఐసీఐసీఐ ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా ఐసీఐసీఐ ఫౌండేషన్ దేశవ్యాప్తంగా 2.6 మిలియన్లకు పైగా చెట్లను నాటింది, 5000 గ్రామీణ పాఠశాలలు, వాటర్‌షెడ్ నిర్మాణాల వద్ద సంవత్సరానికి 17.1 బిలియన్ లీటర్ల వర్షపు నీటిని సేకరించే సామర్థ్యాన్ని సృష్టించిందన్నారు. గ్రామీణ పాఠశాలలకు రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్‌లను ఏర్పాటు చేసిందన్నారు. నైపుణ్య కార్యక్రమం ల ద్వారా 2.9 మిలియన్ల మందికి ప్రయోజనం చేకూర్చిందన్నారు.టాటా మెమోరియల్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.ఎ.బద్వే మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా క్యాన్సర్ సంరక్షణను మెరుగుపరచడానికి అతిపెద్ద సీఎస్ ఆర్ కార్యక్రమాల్లో ఒక దానిని ప్రారంభించిన ఐసీఐసీఐ ఫౌండేషన్‌కు తాము కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## HCLTech పై కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేసిన ఉద్యోగుల సంఘం..



సేవల సం॥24 కోసం దాని ఎంగేజ్‌మెంట్ పెర్ఫార్మెన్స్ బోనస్ చెల్లింపు విధానాన్ని అప్‌డేట్ చేసిన తర్వాత, ఉద్యోగుల సంఘం నాసెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయీస్ సెనేట్ (NITES) HCLTech%కి వ్యతిరేకంగా కార్మిక, ఉపాధి మ ంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేసింది ఇటీవల త్రైమాసిక పనితీరు రేటింగ్ ప్రాతిపదికన చెల్లించే దాని ప్రీ-కోవిడ్ ఫార్మాట్‌కు తిరిగి తీసుకొచ్చింది. ఇది మహమ్మారి సమయంలో, ఇప్పటి వరకు 100 శాతం చెల్లిస్తున్నారు.ఇప్పుడు తగ్గిన నెలవారీ జీతాలపై చూస్తున్న ఉద్యోగులకు ఇది మింగుడుపడలేదు. ఇది ఏప్రిల్ 1 నుంచి అమలు చేయబడినప్పటికీ, ఉద్యోగులు ఈ మార్పు గురించి ఒక రోజు ముందు ఇమెయిల్ ద్వారా తెలిపారు. స్థూల-ఆర్థిక అనిశ్చితులు, గ్లోబల్ బ్యాంకింగ్ సంక్షోభం, ద్రవ్యోల్బణం, క్లయింట్లు సాంకేతిక వ్యయాలను తగ్గించుకుంటున్న నేపథ్యంలో భారతీయ %ఐ% రంగం నియామకాలను తగ్గించుకోవడం, ఖర్చులను ఆప్టిమైజ్ చేయాలని చూస్తున్న సమయంలో ఇది వస్తుంది. HCLTech,E3 బ్యాండ్ వరకు మా మొత్తం పరిహారం ప్యాకేజీలో భాగంగా మేము ఎల్లప్పుడూ ఎంగేజ్‌మెంట్ "పనితీరు" బోనస్ (EPB) ని అందిస్తున్నాము.సాధారణంగా మొత్తం పరిహారంలో 3-4 శాతం, సగటు చెల్లింపు సుమారు 80 శాతం. మా ఉపాధి ఒప్పందం EPB ని పెర్ఫార్మెన్స్-లింక్డ్ వేరియబుల్ పేగా గుర్తిస్తుంది. ఇది కంపెనీ పాలసీ ద్వారా నిర్వహిస్తారు" అని HCLTech ప్రతినిధి చెప్పారు. "మహమ్మారి సమయంలో ఉద్యోగులకు మద్దతు ఇవ్వడానికి, కంపెనీ ఒక పాలసీ మినహాయింపు ఇచ్చింది. పనితీరుతో సంబంధం లేకుండా 100% EPB చెల్లించింది. మహమ్మారి తర్వాత, కంపెనీ అసలు పాలసీకి తిరిగి వస్తోంది"అని ప్రతినిధి తెలిపారు.

'గత పాలసీ ప్రకారం, ఉద్యోగులు బెంచ్‌లో ఉన్నప్పటికీ, నెలవారీ ప్రాతిపదికన స్థిరమైన రేటుతో చెల్లించబడుతుందని టెక్నాలజీస్ ఉద్యోగులకు హామీ ఇచ్చింది. అయినప్పటికీ, EPB చెల్లింపులను నిర్ణయించడానికి త్రైమాసిక పనితీరు సమీక్ష ప్రక్రియను అమలు చేస్తూ కంపెనీ ఆకస్మికంగా పాలసీని మార్చింది అని NITES ప్రెసిడెంట్ హర్‌ప్రీత్ సింగ్ సలూజా తెలిపారు.

## బెస్ట్ మల్టీక్యాప్ మ్యూచువల్ ఫండ్స్..




మల్టీక్యాప్ మ్యూచువల్ ఫండ్స్ లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్ కంపెనీల్లో పెట్టుబడి పెడతాయి. ఈ కేటగిరీలోని పథకాలు 3-4 సంవత్సరాల కాలంలో అధిక రాబడికి అవకాశం కల్పిస్తాయి. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా వెబ్‌సైట్‌లోని డేటా 5 సంవత్సరాలలో 5 మల్టీ-క్యాప్ పథకాలు 13% నుంచి 21% వార్షిక రాబడిని అందించాయి. ఈ స్కీమ్‌లలో దేనిలోనైనా రూ. 5,000 5 సంవత్సరాలలో కనీసం రూ. 4.24 లక్షలకు పెరిగి ఉండేవి.క్వాంట్ యాక్టివ్ ఫండ్ : క్వాంట్ యాక్టివ్ ఫండ్ డైరెక్ట్ ప్లాన్ 21.1% రాబడిని అందించగా, సాధారణ ప్లాన్ 5 సంవత్సరాలలో 19.77% రాబడిని ఇచ్చింది. ఈ పథకం నిఫ్టీ 500, మల్టీక్యాప్ 50:25:25 నిష్పత్తిలో పెట్టుబడి పెడుతోంది.మహీంద్రా మాన్యులైఫ్ మల్టీ క్యాప్ ఫండ్ : మహీంద్రా మ్యానులైఫ్ మల్టీ క్యాప్ ఫండ్ డైరెక్ట్ ప్లాన్ 16.84% రాబడిని అందించగా, సాధారణ ప్లాన్ 5 సంవత్సరాలలో 14.76% రాబడిని ఇచ్చింది. ఈ పథకం నిఫ్టీ 500 మల్టీక్యాప్ 50:25:25 ఇన్వెస్ట్ మెంట్ చేస్తోంది.నిప్పాన్ ఇండియా మల్టీ క్యాప్ ఫండ్ : నిప్పాన్ ఇండియా మల్టీ క్యాప్ ఫండ్ డైరెక్ట్ ప్లాన్ 14.82% రాబడిని అందించగా, సాధారణ ప్లాన్ 5 సంవత్సరాలలో 14.04% రాబడిని ఇచ్చింది. ఈ పథకం నిఫ్టీ 500 మల్టీక్యాప్ 50:25:25 నిష్పత్తిలో పెట్టుబడి పెడుతోంది.

## తగ్గిన ఇన్ఫోసిస్ సీఈఓ వేతన.. ఎందుకంటే..




ఇన్ఫోసిస్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సలీల్ పరేఖ్ వార్షిక వేతనం మార్చి 31, 2023తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఐదవ వంతు తగ్గింది. ఇది ఇప్పటికీ ఇన్ఫోసిస్ సగటు జీతం కంటే 627 రెట్లు.శనివారం విడుదల చేసిన ఇన్ఫోసిస్ వార్షిక నివేదిక ప్రకారం, పరేఖ్ %ఖీ%23లో మొత్తం రూ. 56.44 కోట్లను ఆర్జించారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.71 కోట్లుగా ఉంది. ఆర్థిక సంవత్సరంలో అతను తక్కువ నియంత్రిత స్టాక్ యూనిట్లను ఉపయోగించడమే దీనికి ప్రధాన కారణం.నియంత్రిత స్టాక్ యూనిట్లు, స్టాక్ ఆధారిత ఉద్యోగి పరిహారం, వెస్టింగ్ వ్యవధిలో చాలా సంవత్సరాలు కొనసాగవచ్చు, ఆ సమయంలో వాటిని విక్రయించలేరు. ఇన్ఫోసిస్ మధ్యస్థ జీతం రూ. 9 లక్షలుగా ఉంది. పరేఖ్ సంపాదన సగటు ఇన్ఫోసిస్ ఉద్యోగి కంటే 627 రెట్లుగా ఉంది. ఆయన జీతంతో ఇన్ఫోసిస్‌లో కనీసం 125 మంది ఉద్యోగులను తీసుకోవచ్చు.అయితే ఇప్పటికీ, %జఖూ% కంపెనీలో అత్యధిక వేతనం పొందే ఉద్యోగి కాదట. డిసెంబర్‌లో టెక్ మహీంద్రా లిమిటెడ్ సీఈఓగా బాధ్యతలు చేపట్టనున్న అవుట్‌గోయింగ్ ప్రెసిడెంట్ మోహిత్ జోషి మొత్తం రూ. 57.32 కోట్లను తీసుకున్నారు. ఛైర్మన్ నందన్ నీలేకని పూర్తి సంవత్సరానికి ఎలాంటి పరిహారం అందుకోకూడదని నిర్ణయించుకున్నారు. క్రాస్‌టౌన్ ప్రత్యర్థి విప్రో లిమిటెడ్ యొక్క %జఖూ% అయిన థియరీ డెలాపోర్టే కంటే కూడా పరేఖ్ జీతం తక్కువగా ఉంది. డెలాపోర్టే %ఖీ%23లో %ఎ%10 మిలియన్లు (సుమారు రూ. 82.5 కోట్లు) సంపాదించారు.

## మీలో ఈ 4 లక్షణాలు కనబడుతున్నాయా?

**షుగర్ వల్ల రక్తంలో అధిక చక్కెర తీవ్రమైన నరాల నష్టం కలిగిస్తుంది!**



మధుమేహం వ్యాప్తి రోజురోజుకూ పెరుగుతోంది. నేడు, 30 ఏళ్లు పైబడిన వారు చాలా మంది మధుమేహంతో బాధపడుతున్నారు. మధుమేహానికి వివిధ కారణాలు ఉన్నాయి.అయితే, జీవనశైలి మార్పులు, ఊబకాయం మరియు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. మధుమేహం అనేది శరీరం యొక్క ప్యాంక్రియాస్ తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయడంలో విఫలమైనప్పుడు లేదా ఇన్సులిన్‌ను దాని పూర్తి సామర్థ్యంతో ఉపయోగించనప్పుడు సంభవించే దీర్ఘకాలిక ఆరోగ్య పరిస్థితి. ఇది అధిక రక్తపోటు, గుండెపోటు మరియు స్ట్రోక్ వంటి ప్రాణాంతక ప్రభావాలను కలిగిస్తుంది.అలాగే, ఈ వ్యాధి గురించిన ఆందోళన ఏమిటంటే, ఇది నరాలతో సహా శరీరంలోని వివిధ భాగాలను ప్రభావితం చేస్తుంది, అదే సమయంలో అనేక రకాల లక్షణాలను కలిగిస్తుంది. దీన్ని డయాబెటిక్ న్యూరోపతి అంటారు. మధుమేహాన్ని సూచించే మీ శరీరంలోని కొన్ని అనుభూతులను విస్మరించవద్దు. ఆ భావాలు ఏమిటో ఈ కథనంలో తెలుసుకోవచ్చు.

## ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారం, ఫిట్నెస్ అవసరం.. ప్రణీత సుభాష్

ఆరోగ్యంగా, బలంగా ఉండాలంటే మంచి ఆహారం, ఫిట్నెస్ కూడా ఉండాలని నటి ప్రణీత సుభాష్ తెలిపారు. సాధారణ వర్కవుట్ నియమావళితో పాటు, ఒకరి ఆహారపు అలవాట్లను మార్చుకోవటం, సాధారణ ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను సంరక్షించడానికి పండ్లు, కూరగాయలు, బాదం వంటి పోషకమైన పదార్థాలను ఆహారంలో చేర్చుకోవడం చాలా కీలకమన్నారు.ఫిట్‌నెస్ అనేది ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా సెలబ్రిటీలకు చాలా ముఖ్యమైనది. ప్రణీత తన రోజును ప్రారంభించడానికి శ్రద్ధగా అనుసరించే 4 విషయాలు ఇక్కడ పరిశీలిస్తే.


ధ్యానం :మొట్టమొదట తాను ప్రశాంతంగా ధ్యానం చేయడం ద్వారా తన రోజును ప్రారంభించాలనుకుంటున్నాను, ఎందుకంటే ఇది ఒత్తిడిని తగ్గించడానికి, పనితీరు మెరుగు పరచడానికి, సృజనాత్మకతను పెంచడానికి, సాధారణ శ్రేయస్సును



నిర్వహించడానికి సహాయపడుతుందన్నారు. తాను తన మెడిటేషన్ సెషన్‌కు కూర్చునే ముందు తన ఫోన్ వైపు చూడకుండా లేదా మరే ఇతర కార్యకలాపాలలో మునిగి పోకుండా చూసుకుంటానన్నారు.

## పెరుగు లేదా పెరుగు అన్నంతో మామిడి పండ్లను కలిపి తినకూడదు?

**ఎందుకో తెలుసా? ఏమౌతుందో తెలుసా?**



పెరుగు ఆరోగ్యానికి మంచిదని దాదాపు చాలా మందికి తెలుసు.ప్రతిరోజు పెరుగు తినడం వల్ల ఎలాంటి సమస్యలు ఉండవని పెద్దవారు చెబుతుంటారు. పెరుగు మంచి ప్రోబయోటిక్ కావడం వల్ల ప్రేగు ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది.అయితే పెరుగును చాలామంది ఏదో ఒక దాంట్లో కలుపుకుని తింటూ ఉంటారు.కొన్ని ఆహార పదార్థాలు కలిపి తినడం వల్ల ఆరోగ్యం పై చెడు ప్రభావం పడుతుంది.

పెరుగు లో పండ్లు కలుపుకునే తినవచ్చు.సలాడ్, రైతా వంటివి చేసుకుని తినవచ్చు.పెరుగు తో పాటు కలుపుకుని తినకూడని కొన్ని ఆహారాలలో పెరుగు కూడా ఒకటి. పెరుగుతో పాటు మామిడి పండ్లు ఎందుకు తినకూడదో..తింటే ఎలాంటి సమస్యలు వస్తాయో ఇక్కడ తెలుసుకుందాం.పెరుగు :

రోజూ పెరుగు తినడం మీ ఆరోగ్యానికి ఎంతో మంచిది. చాలా మంది ప్రజలు వారి ఆహారంలో పెరుగు అన్నది ముఖ్యమైన దానిగా భావిస్తారు. మీ ఆరోగ్యానికే కాకుండా చర్మానికి కూడా పెరుగు ఎంతగానో మేలు చేస్తుంది.

PRINTED BY S.S PRINTING PRESS, PUBLISHED BY REDDY SHEKAR ON BEHALF OF S.S PRINTING PRESS OWNED BY MD.ALI, PRINTED AT S.S PRINTING PRESS H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR REDDY SHEKAR, TITLE CODE : TELTEL 02048, Ph No 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM